అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణుల మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 283 | 25-11-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బాలీవుడ్ దిగ్గజ నటుడు
# ధర్మేంద్ర మృతి

కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

వివరాలు 2లో..




## కోకాపేటలో తిరగరాసిన
# రికార్డులు

ఎకరం ధర రూ.137.25 కోట్లు

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## అన్ని రంగాల్లో పిల్లలు
# రాణించాలి



2 లో..

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి



మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడ లేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు.

## జిహెచ్ఎంసి ఎన్నికలకు
# సిద్ధంగా ఉండాలి



2

### కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
### కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు.



7

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

### వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
### సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
### జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి



7

## మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

### ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు
### మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు



కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు.

## అధికారిక వాహనం వదిలిన మాజీ సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణం చేసారు. ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ తాను వచ్చిన అధికారిక కారును కొత్త సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కోసం రాష్ట్రపతి భవన్ వద్ద వదిలి వెళ్లినట్లు జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. నిబంధనల ప్రకారం సీజేఐగా పదవీవి రమణ చేసిన అనంతరం మాజీ సీజేఐలు సీజేఐకి ప్రభుత్వం ఇచ్చే ఇతర సౌకర్యాలను వీడాల్సి ఉంటుంది.

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

### ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
### హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి



భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.


## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి


తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి


### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స





ముంబై, అక్షరకలం ప్రతినిధి



భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు



వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్



ధర్మేంద్ర అంత్య క్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.



# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

**చదువుతోనే ఉజ్వల భవిష్యత్**

**కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్**

**తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి**

**అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి**

**గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే**

**అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం**

**సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**

కొడంగల్, అక్షరకలం ప్రతినిధి



మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి**

**గరేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం**




హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# మరోమారు కుత్సిత బుద్ధిని చాటుకున్న చైనా

## అరుణాచల్ యువతికి చైనాలో అవమానం పాస్‌పోర్ట్ ఉన్నా..చెల్లదని వేధింపులు

న్యూఢిల్లీ,

చైనా మరోమారు తన కుత్సిత బుద్ధిని చాటుకుంది. అరుణాచల్ తమదే అన్న వాదన కోసం ఏ చిన్న అవకాశం దొరికినా వదలడం లేదు. తాజాగా ఇలాంటి ఘటన కలకలం రేపింది. చైనాలో షాంఘై పుడాంగ్ విమానాశ్రయంలో భారత మహిళకు వేధింపులు ఎదురయ్యాయి. అరుణాచల్ ప్రదేశ్ చైనాదే అంటూ తన భారత పాస్‌పోర్ట్‌ను గుర్తించేందుకు ఆ దేశ అధికారులు నిరాకరించారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈనెల 21న పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ అనే మహిళ లండన్ నుంచి జపాన్‌కు వెళ్లే విమానం ఎక్కారు. అయితే ట్రాన్సిట్ హాల్ట్ కోసం అది చైనా నగరం షాంఘైలో దిగింది. అక్కడ తన పాస్‌పోర్ట్‌ను అధికారులు తనిఖీ చేశారని ఆమె చెప్పారు. అందులో తాను పుట్టిన రాష్ట్రం పేరు అరుణాచల్ ప్రదేశ్ అని ఉందని వెల్లడించారు. అది చూసిన తర్వాత ఇమిగ్రేషన్ అధికారులు తన పాస్‌పోర్ట్ చెల్లదని ప్రకటించారని ఆమె ఆరోపించారు. వారు ఆ ఈశాన్య రాష్ట్రాన్ని చైనాలో భాగమని పట్టుబట్టారన్నారు. ఇమిగ్రేషన్ అధికారులు, చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది తనవైపు చూసి నవ్వారని, చైనీస్ పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోమని హేళన చేశారని ఆమె వాపోయారు. చెల్లుబాటు అయ్యే వీసా ఉన్నా కూడా తన పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకున్నారని, జపాన్ వెళ్లే విమానం ఎక్కనివ్వలేదని మీడియాకు వెల్లడించారు. తనను ట్రాన్సిట్ ఏరియాకే పరిమితం చేశారని, మళ్లీ టికెట్లు బుక్ చేసుకోనివ్వలేదని, చివరకు ఆహారం కొనేందుకు కూడా అంగీకరించలేదన్నారు. యూకేలోని ఫ్రెండ్ ద్వారా షాంఘైలోని భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించిన తర్వాతే తనకు సహాయం అందిందని పేర్కొన్నారు. భారత అధికారుల సహాయంతోనే తాను అక్కడి నుంచి బయట పడినట్లు చెప్పారు. అలాగే దీనిపై తాను ప్రధాని మోదీకి, ఇతర సీనియర్ అధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. ఇదంతా భారత సార్వభౌమత్వాన్ని, అరుణాచల్ ప్రదేశ్ ప్రజలను అవమానించడమేనని ఆ లేఖలో అభివర్ణించారు. ఈ పెమా వాంగ్‌జోమ్ థాంగ్‌డోక్ ప్రస్తుతం యూకేలో నివసిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారికంగా ఎలాంటి స్పందనా రాలేదు.

# రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

### ఆనాటి విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్



న్యూఢిల్లీ,

అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు.022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

# కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

### ఆయుధాలు వీడుతామని ప్రకటన

### కూంబింగ్ చర్యలు ఆపాలని షరతలు

విజయవాడ,

వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో



సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

# స్మృతి మంధాన తండ్రి క్షేమం

### స్వల్ప అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిపలాశ్

### డిశ్చార్జ్ అయినట్లు సన్నిహితుల వెల్లడి

న్యూఢిల్లీ,

భారత మహిళా స్టార్ ప్లేయర్ స్మృతి మందాన వివాహం చివరి నిమిషంలో వాయిదా పడింది. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ తో స్మృతి వివాహం ఆదివారం సాయంత్రం జరగాల్సి ఉండగా అనూహ్యంగా వాయిదాపడింది. ఉదయం ఆమె తండ్రి శ్రీనివాస్ మందాన గుండెపోటుకు గురయ్యారు. దీంతో పెళ్లి వాయిదా పడింది. ఈ షాక్ లో ఉన్న స్మృతికి మరో షాక్ తగిలింది. ఆమెకు కాబోయే భర్త పలాశ్ కూడా అనారోగ్యానికి గురయ్యారు. పలాశ్ ముచ్చల్ వైరల్ ఇన్ఫెక్షన్‌కు గురయ్యారు. దీనితో పాటు ఎసిడిటీ పెరిగినట్లు ఆయన స్నేహితులు తెలిపారు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. చికిత్స తర్వాత పలాశ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం స్మృతి మందాన తండ్రి శ్రీనివాస్ మందాన సాంగ్లీలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కొన్ని రోజుల కిందటే మందాన వివాహ వేడుకలు మొదలయ్యాయి. మెహందీ, హల్దీ, సంగీత్ కార్యక్రమాలు నిర్వహించారు. స్మృతి తండ్రి పూర్తిస్థాయిలో కోలుకునేదాకా ఆమె తన వివాహాన్ని వాయిదావేయాలని నిర్ణయించుకున్నట్టు ప్రకటించారు. చికిత్స అనంతరం అతడు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.


# తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

### రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం



తిరుపతి

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం





నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.



# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

ముంబయి,

ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ముంబయి నుంచి డెహ్రాడూన్ కు బయల్దేరిన ఇండిగో 6ఇ5032 విమానాన్ని మార్గం మధ్యలో ఆకస్మాత్తుగా ఓ పక్షి ఢీకొంది. అప్రమత్తమైన పైలట్.. వెంటనే విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ క్రమంలో విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికార ప్రతినిధి ఒకరు అధికారికంగా వెల్లడించారు. ఆ సమయంలో విమానంలో సుమారు 186 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రత్యామ్నాయ ంగా మరో విమానం ద్వారా సర్వీసును పునరుద్ధరించింది ఎయిర్ఇండియా. ఈ స్వల్ప విరా మంలో ప్రయాణికులకు విమానయాన సిబ్బంది అల్పాహారం అందించినట్టు అధికారులు తెలిపారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం

చెన్నై,

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమ య్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఐదేళ్ల జగన్ పాలనలో రైతులకు కన్నీళ్లే

### ఒక్క మంచి పనిచేయని వైకాపా ప్రభుత్వం

### ఘాటుగా విమర్శించిన ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

న్యూఢిల్లీ జగన్ హయాంలోని ఐదేళ్లలో రైతుల కోసం చేసిన మంచి పనులు ఏమున్నాయని తెలుగుదేశం పార్టీ విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రశ్నించారు. జగన్ పాలనలో రైతులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని ధ్వజమెత్తారు. అన్నదాతలు వైసీపీ హయాంలో చాలా నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కలిశెట్టి అప్పలనాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో రెండు విడతలుగా 'అన్నదాత సుఖీభవ' నిధులు విడుదల చేశామని స్పష్టం చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు రైతులకు ఇప్పటికే రూ.14,000 ఇచ్చామని చెప్పుకొచ్చారు. త్వరలో మూడో విడతగా రూ.6,000 విడుదల చేస్తామని పేర్కొన్నారు. మొత్తం సంవత్సరానికి రూ.20,000 అన్నదాతలకు సహాయం చేశామని తెలిపారు. ప్రకృతి విపత్తుల్లో సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఫీల్డ్‌లోకి వచ్చి చర్యలు చేపట్టారని గుర్తుచేశారు. రైతాంగం ఎన్డీఏ నాయకత్వానికి పూర్తిగా అనుకూలంగా ఉందని తెలిపారు. జగన్ నాంపల్లి కోర్టుకు హాజరు కావడాన్ని కూడా పూర్తిగా రాజకీయ ర్యాలీగా మార్చారని విమర్శలు చేశారు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు. పీకి పెట్టుబడులు భారీగా వస్తున్నాయని.. ఇదంతా చంద్రబాబు నాయకత్వం వల్లే సాధ్యమవుతోందని వివరించారు. విశాఖపట్నంలో నిర్వహించిన సమ్మిట్‌లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏపీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. సీఎం సతీమణి నారా భువనేశ్వరి ప్రజల్లో మమేకమై వారి ప్రశంసలు అందుకుంటున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను నెంబర్ వన్ రాష్ట్రంగా చేస్తామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు.

# డాక్టర్‌కు వీసా నిరాకరణతో ఆత్మహత్య

హైదరాబాద్, వీసా రాకపోవడంతో ఓ వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. హైదరాబాద్ పద్మారావు నగర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. కొద్ది రోజుల క్రితం డాక్టర్ రోహిణికి వీసా నిరాకరించినట్లు తెలుస్తోంది. దీంతో ఆమె మనస్థాపం చెంది నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం. ఈ క్రమంలోనే రోహిణి గదిలో సూసైడ్ నోట్ లభ్యమైంది. వైద్యురాలు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. చిలకలగూడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోహిణి మృతదేహానికి వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. గుంటూరులో ఆమె అంత్యక్రియలను కుటుంబ సభ్యులు పూర్తి చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సుప్రీం తీర్పు...గవర్నర్ల వ్యవహారం !-

పదవీ విరమణ చేయబోతున్న సమయంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధ, గురు వారాల్లో రెండు రాజ్యాంగ ధర్మాసనాలకు నేతృత్వం వహించి తీర్పులిచ్చారు. రాష్ట్రపతి న్యాయ సలహా కోరిన అంశంపై గురువారం ఏకాభిప్రాయంతో తీర్పు సంచలనంగానే పేర్కొనాలి. ఎందుకంటే తమిళనాడు కు సంబంధించిన పలు బిల్లులను గవర్నర్ ఆమోదించకుండా తొక్కిపెడుతుండటంతో అక్కడి ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు గవర్నర్‌ను ఆదేశించింది. బిల్లులను తొక్కిపట్టే విధానాన్ని తప్పుబట్టింది. అయితే, గవర్నర్ మాత్రం బిల్లులను ఆమోదించలేదు. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ ఈ ఏడాది ఏప్రిల్ 8న సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా పది బిల్లులను నిరవధికంగా తొక్కిపట్టారని ప్రకటించింది. రాజ్యాంగ విధుల్లో విఫలయ్యారని, రాజ్యాంగబద్ధ పాలన కూలిపోయే పరిస్థితి కల్పించారని మండిపడింది. బిల్లులు తిప్పిపంపకుండా దగ్గర పెట్టుకోవడం కుదరదని చెప్పింది. తిప్పి పంపిన తర్వాత మళ్లీ శాసనసభ ఆమోదిస్తే గవర్నర్ ఆమోదించాల్సిందేనని స్పష్టం చేసింది. గవర్నర్‌కు పంపిన బిల్లులు ఆమోదం పొందినట్లుగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మే 13న రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టును 14 ప్రశ్నలతో న్యాయ సలహా కోరింది. వాటికి సుప్రీంకోర్టు గురువారం సమాధానం ఇచ్చింది. వాదనల సమయంలో ఏప్రిల్ 8 నాటి సుప్రీంకోర్టు తీర్పును తోసిపుచ్చే ఉద్దేశం లేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పదేపదే చెప్పారు. గురువారం నాటి తీర్పు కాపీలోనూ... మరో తీర్పును తోసిపుచ్చేందుకు రాష్ట్రపతి ఆర్టికల్ 143 కింద సలహా కోరడాన్ని ఉపకరణంగా వాడటం కుదరదని పేర్కొంది. ప్రత్యేకించి కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లు ఆయా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కొంత పెత్తనం చెలాయిస్తున్నారు. ప్రధానంగా బిల్లుల ఆమోదం విషయంలో వారు సకాలంలో నిర్ణయం తీసుకోవడం లేదు. లేదా తిప్పి పంపడం లేదు. ప్రధానంగా బెంగాల్, తమిళనాడు, తెలంగాణల్లో ఇలాంటి పరిస్థితులను చూశాం. అయితే రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదంలో గడువు విధించడం తగదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇటీవలే తేల్చిచెప్పింది. ఈ తీర్పుతో ఇప్పుడు గవర్నర్ల వద్ద బిల్లులు పెండింగ్‌లో ఉన్నా ప్రశ్నించే అవకాశం లేకుండా పోయింది. అలాగే బిల్లులను సకాలంలో పంపాలన్న నిబంధన లేకపోతే వారు రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చెలాయిస్తారని తమిళనాడు, బెంగాల్ తదితర రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలో పార్లమెంట్ దీనిపై చర్చించాల్సి ఉంది. గవర్నర్లకు ఉండే వెసలుబాటులోనూ సమయాభావన ఉండాలన్న దానిపై చర్చించాలి. అవసరమైతే చట్టపరంగా మార్పులకు శ్రీకారం చుట్టాలి.అప్పుడే రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలకు ఆమోదం దక్కుతుంది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన బిల్లుల ఆమోదంలో గవర్నర్ సొంత విచక్షణతో నిర్ణయం తీసుకోవచ్చని కూడా స్పష్టం చేసింది. అయితే, గవర్నర్ ఎటువంటి కారణం చెప్పకుండా నిరవధికంగా ఆలస్యం చేయడం తగదని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఏఎస్ చంద్రశేఖర్ సభ్యులుగా ఉన్న ధర్మాసనం అభిప్రాయ పడింది. అటువంటి సమయంలో సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవా లని గవర్నర్‌ను న్యాయస్థానం ఆదేశించవచ్చని చెప్పింది. రాష్ట్రాల శాసన సభలు ఆమోదించి పంపించిన బిల్లులకు గవర్నర్ సమ్మతి తెలిపే అంశానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక నిర్ణయాన్ని వెలువరించింది. రాష్ట్రపతి, గవర్నర్లు తీసుకునే చర్యలు

న్యాయస్థానాల పరిశీలనకు అతీతం కాదని చెబుతూనే రాజ్యాంగ అధినేతలకు బిల్లుల ఆమోదం కోసం గడువు విధించడం సరైంది కాదని స్పష్టం చేసింది. రాష్ట్రపతి రాజ్యాంగాధినేత కావడం వల్ల కొంత ఆలోచన చేయవచ్చు. కానీ గవర్నర్లు ఈ విషయంలో కొంత రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎందుకంటే బిల్లులను తొక్కిపెట్టి కాలయాపన చేయడం వల్ల తీసుకోవాల్సిన నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయి. సుప్రీం తీర్పు తరవాత తమిళనాడు సిఎం స్టాలిన్ కూడా స్పందించారు. గవర్నర్లకు సమయం ఉండాలని, నిర్దేవజత గడువు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇకపోతే గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయని సుప్రీంకోర్టు తెలిపింది. ఒక బిల్లు గవర్నర్ దగ్గరికి వచ్చినప్పుడు అన్నీ పరిశీలించి సమ్మతి తెలియ జేయడం లేదా ఏదైనా సహేతుకమైన కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం చేయాలి. లేదా బిల్లును తిరస్కరించి తిరిగి అసెంబ్లీకి పంపడం చేయాలి. కానీ చాలా సందర్భాల్లో అలా జరగడం లేదు. తమిళనాడు గవర్నర్ రవి ఇలాంటి నిబంధనలు పక్కన పెట్టారు. తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సమయంలో తమిళిసై సైతం ఇదే ధోరణితో ఉన్నారు. ప్రభుత్వాలు ఏదైనా నిర్ణయం తీసుకుంటే సకాలంలో ఔనని లేదా కాదని చెబితే బాగుండేది. కానీ దానిపై సమాధానం ఇవ్వక పోవడం అన్నది, ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేదే తప్ప మరోటి కాదు. అయితే ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో రాజ్యాంగంలోని 200 నిబంధన కింద గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారని, అటువంటి సమయంలో న్యాయస్థానాలు గడువు విధించడం సరికాదని సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం అభిప్రాయ పడింది. బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు కానీ, ఆమోదాన్ని నిలిపివేసే సమయంలో కానీ గవర్నర్ తన సొంత విచక్షణ ప్రకారం వ్యవహరించవచ్చని కూడా సూచించింది. అలాంటి సమయాల్లో మంత్రి మండలి సలహా ప్రకారం నడుచుకోవాల్సిన అవసరం లేదు. అయితే, సుదీర్ఘకాలం వివరించలేని కారణాల వల్ల ఒక బిల్లుపై నిర్ణయం తీసుకోకపోతే సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవలసిందిగా కోర్టు గవర్నర్‌కు పరిమితమైన ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. 361 అధికరణ కింద వారికి రక్షణ కవచం ఉన్నప్పటికీ సుదీర్ఘమైన ఆలస్యం జరిగినప్పుడు హేతుబద్ధమైన సమయంలో బిల్లులను ఆమోదించేందుకు, తిరిగి పంపేందుకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయవచ్చని తెలిపింది. ఇకపోతే తన పరిశీలనకు వచ్చిన ప్రతి బిల్లుపై రాష్ట్రపతి రాజ్యాగంలోని 143వ అధికరణం కింద సుప్రీంకోర్టు సలహా కోరనవసరం లేదు. గవర్నర్లు నిరవధికంగా ఒక బిల్లును తమ వద్ద ఉంచుకోరాదు అనేదే ప్రధానం. అందువల్ల పరిమితమైన న్యాయ సమీక్ష ఉండవచ్చని రాజ్యాంగ ధర్మాసనం తన ఏకగ్రీవ తీర్పులో అభిప్రాయపడింది. రాజ్యాంగంలో బిల్లును సాధ్యమైనంత త్వరగా ఆమోదించాలని ఉన్నప్పటికీ దాన్ని గవర్నర్లకు, రాష్ట్రపతికి డెడ్‌లైన్ పెట్టేందుకు రాజ్యాంగం ఇచ్చిన అనుమతిగా భావించనక్కరలేదని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. డెడ్‌లైన్ పెట్టి, ఆలోగా ఆమోదం ఇవ్వకపోతే లభించినట్లుగానే భావించడం రాజ్యాంగంలోని అధికారాల విభజన సూత్రానికి భంగం కలిగిస్తుందని తెలిపింది. మొత్తంగా గవర్నర్లకు ఇప్పుడు విచక్షణ ఉందని తేల్చింది. అంటే బిల్లులను ఎంతకాలమైనా పెండింగ్‌లో పెట్టుకునే అవకాశం ఉంది. అయితే అది ఎంతకాలం అన్న చర్చ జరగాలి. లేదా దానికి కూడా పరిమిత కాలం అంటూ ఉండాలి. అప్పుడే గవర్నర్ల పెత్తనం అతిగా ఉండదు. తమిళనాడు వ్యవహారం, సుప్రీం తీర్పు నేపథ్యంలో గవర్నర్లకు సంబంధించి తప్పకుండా చర్చచేయాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ పూనుకోవాలి. ఇలాంటి విషయాల్లో విపక్షపార్టీ సభ్యులు చర్చకు పట్టుబట్టాలి. అప్పుడు సమస్యకు మార్గం దక్కగలదు.



# తిరుమలనాథ దేవస్థాన భూములకు హద్దులు ఏర్పాటు

### 15 ఎకరాల భూమి స్వాధీనం చేసుకున్న దేవాదాయ శాఖ

**చిట్యాల : అక్షర కలం ( నవంబర్ 24)**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం చిట్యాల మండలం



పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ భూమికి సర్వే నెంబర్ 201 లోని 102 ఎకరాల భూమికి గుట్టకు నాలుగు వైపులా సర్వే నిర్వహించి హద్దురాలను ఏర్పాటు చేశారు. గత 13 నెలలుగా పలుమార్లు గ్రామస్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు గ్రామానికి చెందిన ప్రముఖులు ఫిర్యాదు చేయటంతో సోమవారం రోజున నల్గొండ డిప్యూటీ సర్వేయర్ పవన్ కుమార్ సర్వే నిర్వహించి గుట్టకు నాలుగు వైపులా హద్దురాలను ఏర్పాటు చేశారు. త్వరలోనే దేవాలయ భూములకు కంచెను ఏర్పాటుచేసి దేవాలయ భూములను రక్షిస్తామని . ఇకపై దేవస్థాన భూమిలో రోడ్డు పనులు గాని మట్టి తవ్వకంగాని ఎలాంటివి కూడా చేపట్ట వద్దని చేపట్టిన యెడల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు సుమారు 15 ఎకరాల పైగా అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రజినీకాంత్, దేవస్థాన అధికారులు సుమతి, అంబాటి నాగిరెడ్డి, గ్రామ జిపిఓ రాణి, డిప్యూటీ తాసిల్దార్ సురేష్, గ్రామ ప్రముఖులు చేకూరి గణేష్ మాదిగ, పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి నరసింహ, నీలకంఠం లింగస్వామి, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, పున్న విష్ణు, మాచర్ల యాదగిరి, ఏర్పుల సత్తయ్య, పొట్లపల్లి వేణు, మోర రాములు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా కలెక్టర్ కృషి అభినందనీయం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:**


కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మహిళా సంఘాల సభ్యులతో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:**

మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. నవంబర్ 25వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా





సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, అధికారుల పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద బీసీ జేఏసీ ధర్నా



**చెన్నూరు నవంబర్ 24 అక్షర కలం ప్రతినిధి:-**

చెన్నూరు నియోజకవర్గం భీమారం మండల వ్యాప్తంగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో ఒకచోట కూడా అవకాశం కల్పించనందుకు భీమారం ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించిన భీమారం మండల బిసి జేఏసీ నాయకులు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. భీమారం మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉండగా ఒకచోట కూడా అవకాశం కల్పించలేదని, బీసీ సమాజానికి పూర్తిగా అన్యాయం చేశారని, ఎంపీడీవో మధుసూదన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు.

# ప్రజా ప్రభుత్వంలో నేరవేరుతున్న పేదింటి కళ

### - ప్రతి పేదవాడికి ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వం లక్ష్యం

### - కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

**కల్వకుర్తి,తలకొండపల్లి, నవంబర్ 24,అక్షరకలం**

తలకొండపల్లిమండలంలోని జూలపల్లి గ్రామంలో కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇల్లు మంజూరు చేయిస్తామని జూలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వాడ్యాల జైపాల్ రెడ్డిఅన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిసహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకుముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది.చిలుకుల లావణ్య శివ కుమార్ ప్రజాపతి,కాకునూరి కవిత రమేష్ నక్క వెంకటమ్మ (కీర్తిశేషులు )ఎల్లప్ప యాదవ్, దంపతులకు ఇందిరమ్మా



ఇండ్లకుముగ్గు పోసి ఇంటి నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జూలపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వివేక్ వర్ధన్ గారు గ్రామా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొలమోని(తొమ్మిది రేకుల) శ్రీనివాసులు వెల్దండ శ్రీరాములు ఇంద్రకంటి రాఘవేంద్ర గౌడ్ మాచర్ల శ్రీనివాసులు (మాజీ డిప్యూటీ సర్పంచ్) జక్కు యాదగిరి రెడ్డి గౌత రెడ్డి రంగారెడ్డి చిలుకల మల్లేష్ ప్రజాపతి కదారి నరసింహ యాదవ్ శివ యాదవ్ మల్లయ్య యాదవ్ నక్క యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల భీమా పెంపు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:**

భవన, ఇతర నిర్మాణ కార్మికులకు సంబంధించిన బీమా పెంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో మంచిర్యాల రాజ్యసభ మండల అధికారి శ్రీనివాస్ రావు, సహాయ కార్మిక కమిషనర్ పి నరసింహస్వామి, అధికారులతో కలిసి బీమా పెంపు సంబంధిత గోడ పత్రులు, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భవన, ఇతర నిర్మాణ రంగాల కార్మికులకు సంబంధించిన ప్రమాద బీమా క్రింద లబ్ధి మొత్తాన్ని 6 లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, సహజ మరణం క్రింద లబ్ధి మొత్తాన్ని 1 లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీ వరకు మంచిర్యాల సహాయ కార్మిక శాఖ అధికారులు మండలాల వారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి కార్మికులకు ప్రమాద బీమా ఆవశ్యకతపై వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన కార్మికులు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. వివరాల కొరకు సహాయ కార్మిక అధికారి కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:**

విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డిసిపి భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, జిల్లా ఆబ్కారీ - మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, జైపూర్, బెల్లంపల్లి ఎసిపిలు వెంకటేశ్వర్లు, రవికుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని



తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహారీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. డిసిపి మాట్లాడుతూ, జిల్లాలో నమోదైన మాదకద్రవ్యాల సంబంధించి 2025 సంవత్సరంలో 55 కేసులు నమోదు కాగా, 156 మంది అరెస్టు అయ్యారని, 41 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకోవడం జరిగిందని, మాదకద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని తెలిపారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క






సూర్యాపేట అక్షర కలం

మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన(మంగళవారం) రాష్ట్రవ్యాప్తంగా మరొక విడత మహిళలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు వడ్డీ లేని రుణాలనుచేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 3.50 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలకు 300.40 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 6 కోట్లు 99 లక్షలు 13,779 స్వయం సహాయక సంఘాలకు 25-11-2025న(మంగళవారం) ప్రతి నియోజకవర్గ శాసనసభ్యుల చేతుల మీదుగా సమావేశం ఏర్పాటు చేసి చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే గత రెండు సంవత్సరాల నుండి ప్రభుత్వం చేపట్టిన సామాజిక ఆర్థిక కార్యక్రమాలు వివరించడం జరుగుతుందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన అన్ని రకాలైన సంక్షేమ కార్యక్రమాలను శాసనసభ్యులు వివరిస్తూ పండుగ వాతావరణంలో విజయవంతం చేయవలసిందిగా ఆదేశించారు. దీనికిగాను స్పెషల్ ఆఫీసర్లుగా ఆర్డీవో లను నియమించామని తెలిపారు. ప్రతి గ్రామం నుండి పాలకవర్గ సభ్యులు, అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు అన్ని గ్రామాల నుండి హాజరు కావలసినదిగా అదనపు కలెక్టర్ అన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వివి అప్పారావు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, డిటిడిఓ శంకర్, అడిషనల్ పీడీ సురేష్, డీపీఎం లక్ష్మీనారాయణ, జిల్లా స్వయం సహాయక సంఘం ప్రెసిడెంట్ కే సరిత, కార్యదర్శి జమున, కోశాధికారి రమణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టెస్ట్ క్రికెట్‌ను ఖూనీ చేస్తున్నారు

### మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్

కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా ఎదుర్కొన్న పరాజయంపై మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా 93 పరుగులకే కుప్పకూలడంపై ఆయన ఘాటుగా స్పందించారు. ఇలాంటి ర్యాంక్ టర్నర్లను తయారు చేస్తూ టెస్ట్ క్రికెట్‌ను పూర్తిగా నాశనం చేస్తున్నారని జట్టు యాజమాన్యంపై మండిపడ్డారు.దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు.దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ ఓటమి అనంతరం తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన హర్భజన్ సింగ్.. "టెస్ట్ క్రికెట్‌కు %=ఖ్రా% (రెస్ట్ ఇన్ పీస్). వారు ఈ ఫార్మాట్‌ను పూర్తిగా నాశనం చేశారు. కొన్నేళ్లుగా ఇలాంటి పిచ్‌లు తయారు చేస్తున్నారు. జట్టు గెలుస్తోంది కాబట్టి ఎవరూ దీని గురించి మాట్లాడటం లేదు. కానీ ఇది సరైన పద్ధతి కాదు" అని ఆరోపించారు.ఇలాంటి పిచ్‌లపై ఆడటం వల్ల ఆటగాళ్లు ఏ మాత్రం ఎదగరని హర్భజన్ అభిప్రాయపడ్డారు. మీరు గానుగెద్దులా ఒకేచోట తిరుగుతున్నారే తప్ప ముందుకు వెళ్లడం లేదని భజ్జీ మండిపడ్డారు. బ్యాటర్లకు పరుగులు ఎలా చేయాలో కూడా తెలియని విధంగా పిచ్‌లను తయారుచేస్తున్నారని అన్నారు. నైపుణ్యంతో కాకుండా పిచ్ వల్లే వికెట్లు పడుతుంటే.. సమర్థుడైన బౌలర్‌కు, బ్యాటర్‌కు తేడా ఏముంటుందని ఆయన ప్రశ్నించారు.తొలి టెస్టులో రెండో రోజే 15 వికెట్లు పడటం, మూడో రోజు రెండు సెషన్లలోపే మ్యాచ్ ముగియడంతో పిచ్‌పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి.

# రింకూ సింగ్ అద్భుతమైన సెంచరీ

భారత జట్టు దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది. నవంబర్ 22న గౌహతిలో జరిగే రెండవ, చివరి మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడనున్నాయి. ఇంతలో, భారత స్టార్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రింకూ సింగ్ రంజీ ట్రోఫీలో తన బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రింకూ సింగ్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. వరుసగా ఫోర్లు, సిక్సర్లు బాదాడు. భారత జట్టు తరపున టెస్ట్ క్రికెట్ ఆడటానికి తన సంసిద్ధతను కూడా అతను సూచించాడు. 2025-26 రంజీ ట్రోఫీలో తమిళనాడుపై జరిగిన మ్యాచ్‌లో భారత యువ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. అతను 247 బంతులు ఎదుర్కొని 176 పరుగులు చేశాడు. రింకు సింగ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ లో 460 పరుగులు చేసి తమిళనాడుపై ఐదు పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రింకు తన ప్రత్యేకమైన స్వభావాన్ని ప్రదర్శించి మైదానం అంతటా అద్భుతమైన షాట్లు ఆడాడు. ఉత్తరప్రదేశ్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ క్లిష్ట పరిస్థితుల్లో ఈ సెంచరీ చేశాడు. రింకు సింగ్ బ్యాటింగ్‌కు వచ్చే సమయానికి ఉత్తరప్రదేశ్ 149 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత రింకు సింగ్ వచ్చి శివమ్ మావితో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జట్టును బలమైన స్థితిలో ఉంచాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అద్భుతమైన రంజీ ట్రోఫీ సీజన్‌తో దేశీయ క్రికెట్‌లో తన సెంచరీల సంఖ్యను పెంచుకున్నాడు. తరచుగా అగ్రశ్రేణి %ఓ్ష%20 బ్యాట్స్‌మన్‌గా పేరుగాంచిన రింకు సింగ్, టెస్ట్ క్రికెట్ ఆడే తన సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించాడు. అతను దేశీయ క్రికెట్‌లో తన తొమ్మిదవ సెంచరీని సాధించాడు. భారత టెస్ట్ జట్టులో స్థానం కోసం తన వాదనను కూడా పదిలం చేసుకున్నాడు. ఈ సెంచరీ సెలెక్టర్లకు కూడా ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపింది. రింకు సింగ్ దేశీయ టెస్ట్ కెరీర్‌లో 57 సగటుతో 3600 పరుగులు సాధించాడు. ఈ కాలంలో అతను తొమ్మిది సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు అతను రెడ్-బాల్ క్రికెట్‌లో కూడా స్థిరంగా పరుగులు సాధిస్తున్నాడని సూచిస్తున్నాయి. భవిష్యత్తులో అతను భారత టెస్ట్ జట్టులో కూడా స్థానం సంపాదించవచ్చు.


# చరిత్ర సృష్టించనున్న రిషభ్ పంత్..

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ చరిత్ర సృష్టించనున్నాడు. దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ తర్వాత టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్న వికెట్ కీపర్‌గా నిలవనున్నాడు. గౌహతి వేదికగా శనివారం నుంచి సౌతాఫ్రికాతో ప్రారంభమయ్యే రెండో టెస్ట్‌తో రిషభ్ పంత్ ఈ ఫీట్ సాధించనున్నాడు. ఈ మ్యాచ్‌కు శుభ్‌మన్ గిల్ దూరం కానున్నాడు. తొలి టెస్ట్ సందర్భంగా మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్ ఇంకా కోలుకోలేదు. బుధవారం భారత జట్టుతో కలిసి అతను గౌహతి వెళ్లినా.. మ్యాచ్ సమయానికి ఫిట్‌నెస్ సాధించే అవకాశాలు లేవు. శుభ్‌మన్ గిల్ గాయంపై బీసీసీఐ అప్‌డేట్ ఇచ్చినా.. రెండో టెస్ట్‌కు అతన్ని దూరంగా ఉంచాలని టీమిండియా మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. శుభ్‌మన్ గిల్ గైర్హాజరీలో టీమిండియాను నడిపించిన వైస్ కెప్టెన్ రిషభ్ పంతే.. రెండో టెస్ట్‌లోనూ సారథ్యం వహించనున్నాడు. పూర్తి స్థాయి కెప్టెన్‌గా రిషభ్ పంత్‌కు ఇదే తొలి టెస్ట్ మ్యాచ్. అతనే కెప్టెన్‌గా బరిలోకి దిగితే.. ధోనీ తర్వాత భారత జట్టును నడిపించిన రెండో వికెట్‌కీపర్‌గా చరిత్రకెక్కుతాడు. 2014 వరకు ధోనీ టెస్ట్‌ల్లో టీమిండియాను నడిపించిన సంగతి తెలిసిందే. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును నడిపించిన ఏకైక వికెట్ కీపర్ అతనే కావడం గమనార్హం. సౌతాఫ్రికాతో రెండో టెస్ట్‌తో రిషభ్ పంత్ ఈ జాబితాలో చేరనున్నాడు.ఓ ప్రముఖ వార్త సంస్థ వివరాల ప్రకారం శుభ్‌మన్ గిల్ ఇంకా ఫిట్ కాలేదని తెలుస్తోంది. కానీ రెండో టెస్ట్ ఆడేందుకు అతను ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. కానీ శుభ్‌మన్ గిల్ విషయంలో ఎలాంటి రిస్క్ తీసుకోవద్దని మేనేజ్‌మెంట్‌కు బీసీసీఐ ఆదేశించిందంట. ఈ క్రమంలోనే గిల్ కోలుకున్నా.. సౌతాఫ్రికాతో 3 వన్డేల సిరీస్ నేపథ్యంలో అతనికి రెండో టెస్ట్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. శుభ్‌మన్ గిల్ గాయంపై బీసీసీఐ బుధవారం కీలక అప్‌డేట్ ఇచ్చింది. 'కోల్‌కతా టెస్ట్‌లో మెడ గాయానికి గురైన శుభ్‌మన్ గిల్‌ను ఆసుపత్రికి తరలించారు. ఒక రోజు అబ్జర్వేషన్‌లో ఉంచి తర్వాత అతన్ని డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం అతను వైద్య చికిత్సకు బాగానే స్పందిస్తున్నాడు. భారత జట్టుతో కలిసి రెండో టెస్ట్ వేదికైన గౌహతికి బుధవారం బయల్దేరుతాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తుంది. అతని పరిస్థితిని బట్టి రెండో టెస్ట్ ఆడే విషయంపై టీమ్‌మేనేజ్‌మెంట్ తుది నిర్ణయం తీసుకుంటుంది.'అని బీసీసఐ ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ రెండో టెస్ట్‌కు అందుబాటులో ఉన్నాడని ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేసింది.

# ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు

## బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ అండగా నిలిచాడు. కొందరు అతని ఎదుగుదలను ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపాడు. కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమిపాలైంది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు బంతిని డిఫెండ్ చేయలేకపోయారు. దాంతో పిచ్ క్యురేటర్‌పై విమర్శలు వచ్చాయి. అయితే క్యురేటర్ తప్పిదం లేదని, తాము కోరిన పిచ్‌నే ఇచ్చాడని మ్యాచ్ అనంతరం గంభీర్ స్పష్టం చేశాడు. తమ బ్యాటర్లే పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడలేకపోయారని తెలిపాడు. దాంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమైంది. గౌహతి వేదికగా శనివారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుండగా.. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గంభీర్‌పై వచ్చిన విమర్శలను తిప్పి కొట్టిన సితాన్షు కోటక్.. కొందరు పనిగట్టుకొని తమ హెడ్ కోచ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అభిప్రాయపడ్డాడు.'క్యురేటర్‌పై విమర్శలు రావద్దనే గౌతమ్ గంభీర్ ఆ నిందను తనపై వేసుకున్నాడు. ఇతర దేశాలు కూడా వారి సొంతగడ్డపై తమ బలాలకు అనుగుణంగా ఉండే పిచ్‌లనే తయారు చేసుకుంటాయి. మేం కూడా సొంతగడ్డపై ఆడేటప్పుడు స్పిన్ పిచ్‌లపై ఆధారపడుతాం. స్పిన్నర్లకు కొంత సాయం లభించేలా నాలుగు, నాలుగున్నర రోజుల పాటు ఆట సాగే పిచ్‌లను ఆశిస్తాం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకరించే పిచ్‌లను కోరుకుంటాం. తొలి టెస్ట్ పరాజయం అనంతరం జనాలు కేవలం గౌతమ్ గంభీర్ గురించే మాట్లాడుతున్నారు. బ్యాటర్ల వైఫల్యం గురించి కానీ బ్యాటింగ్ కోచ్ పనితీరును కానీ ప్రస్తావించడం లేదు. భారత్ ఓడిన ప్రతీసారి గంభీర్‌పైనే విమర్శలు వస్తున్నాయి. బహుషా గంభీర్ పట్ల కొంతమందికి వారి సొంత ఎజెండాలు ఉండవచ్చు. పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. కోల్‌కతా వంటి పిచ్‌లపై రాణించాలంటే బ్యాటర్ల ఫుట్‌వర్క్ బాగుండాలి. బౌలర్లు లెంగ్త్‌ను సరిగ్గా అంచనా వేయగలిగితే ఎలాంటి పిచ్‌పై అయినా రాణించగలరు. మరీ డిఫెన్స్ ఆడితే కూడా ఔటయ్యే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే బౌలర్లు స్థిరమైన ప్రదేశాల్లో బౌలింగ్ చేస్తూనే ఉంటారు. మేం మ్యాచ్‌కు ముందు కొన్ని విషయాలను మాత్రమే చర్చించగలం. ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలి. మరొకరు బిజీ క్రికెట్ ఆడాలని మాత్రమే మాట్లాడుకుంటాం.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు.



# బంగారు పతకానికి కూతవేటు దూరంలో..

## ప్రపంచకప్ ఫైనల్‌లో బాక్సర్ నిఖత్ జరీన్

ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీలో భారత మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ ఆధిపత్యాన్ని చలాయిస్తుంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్.. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకానికి కూతవేటు దూరంలో నిలిచింది. గురువారం జరిగిన పోరులో గెలిచి తుదిపోరుకు చేరడం ద్వారా నిఖత్ జరీన్ పతకాన్ని ఖాయం చేసుకుంది.మహిళల 51 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో బరిలో దిగిన నిఖత్ జరీన్.. ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవా గుల్సెవర్‌ను మట్టికరిపించింది. బాక్సింగ్ న్యాయనిర్ణేతలు అందరూ ఆమెను ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. దీంతో ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీ ఫైనల్లో నిఖత్.. చైనీస్ తైపీకి చెందిన గువో జి జువాన్ తో బంగారు పతకం కోసం పోటీ పడనుంది. ఈ సందర్భంగా తెలంగాణకి చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ మాట్లాడింది. "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ నాకు మెడల్ దక్కడం హ్యాపీగా ఉంది. రాబోయే రోజుల్లో ఇదే విధంగా ముందుకు సాగుతా. గతంలో సొంత గడ్డపై ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచా. ఇప్పుడు ఈ టోర్నీ సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ధీమాగా ఉన్నా"నని నిఖత్ జరీన్ చెప్పుకొచ్చారు. ప్రపంచ బాక్సింగ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఐదుగురు బాక్సర్లు ఫైనల్ చేరారు. వారిలో 57 కిలోల విభాగం సెమీస్‌లో జాస్మిన్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన సర్సెన్బెక్‌పై నెగ్గింది. 57 కిలోల విభాగంలో జాదుమణి సింగ్, 55 కిలోల విభాగంలో పవన్ బర్త్వాల్, 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా కూడా ఫైనల్లో అడుగుపెట్టారు.

# ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ


## పలువురు స్టార్ ప్లేయర్ల కోసం సిద్ధం

అబుదాబిలో డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. ఇక పలువురు స్టార్ ప్లేయర్ల కోసం.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈసారి చాలా మంది ఆటగాళ్లు వేలంలోకి వస్తుండగా.. వారిపై భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన రిషబ్ పంత్ రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు.. ఓ ముగ్గురు ప్లేయర్లు లైన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ 19వ సీజన్ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. అయితే ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో క్లోజ్ అవ్వనుంది. కామెరాన్ గ్రీన్ నుండి ఆండ్రీ రస్సెల్ వరకు.. పలువురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. పంత్ పేరు మీదున్న రూ. 27 కోట్ల రికార్డు కూడా చెరిగే అవకాశం ఉంది.ఈ వేలంలో అందరి కంటే ముందున్న ఆటగాడు.. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్. ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి కామెరాన్ కూడా రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ప్లేయర్‌ని ఆర్సీబీ..ముంబై ఇండియన్స్ నుండి రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌లో కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. కానీ ఈసారి ఫుల్ ఫామ్‌తో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మెగా వేలంలో ఈ ఆటగాడి కోసం ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. కామెరాన్ గ్రీన్‌పై రూ. 25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ఇక 2014 ఐపీఎల్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్న ఆండ్రీ రస్సెల్‌ను..ఈసారి రిలీజ్ చేయడంతో మినీ వేలంలోకి రాబోతున్నాడు. గత సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్‌ను మెగా వేలంలో రూ. 12 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. బ్యాట్, బాల్ రెండింటితోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం ఇతని సొంతం. అందువల్ల ఆండ్రీ రస్సెల్‌పై భారీ బిడ్ పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరానాను.. ఈసారి విడుదల చేసింది. ఐపీఎల్ 2025లో మతీషను రూ. 13 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. ఈ సూపర్ బౌలర్‌కు డెత్ ఓవర్లలో వికెట్లు తీయగల అద్భుతమైన సామర్థ్యం ఉంది. మతీష పతిరానాపై కూడా రూ. 10 కోట్ల వరకు బిడ్ పడే ఛాన్స్ ఉంది.

# ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధం

## అబుదాబిలో డిసెంబర్ 16న వేలం

క్రికెట్ ప్రేమికులకు పండగలాంటి వార్త ఇది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. రాబోయే ఐపీఎల్ 2026 కోసం మినీ వేలం వచ్చే నెల జరగనుంది.



దీనికి సంబంధించిన తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఈసారి వేలాన్ని విదేశాల్లోని అబుదాబిలోని ఎతిహాద్ అరేనాలో డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. మినీ వేలానికి ముందు 10 జట్లు కలిసి మొత్తం 173 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ఇంకా 77 స్లాట్లు మిగిలి ఉన్నాయి. అన్ని జట్ల పర్సులలో కలిపి మొత్తం రూ.237.55 కోట్ల డబ్బు వేలంలో అందుబాటులో ఉంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఒక జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లు ఉండవచ్చు. పంజాబ్ కింగ్స్ 21 మందిని, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ చెరో 20 మందిని ఇప్పటికే రిటైన్ చేసుకున్నాయి. ఫ్రాంచైజీల వద్ద మిగిలిన డబ్బు లెక్కల ప్రకారం.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉన్నాయి. వీరు ఏకంగా 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఆండ్రే రసెల్, వెంకటేశ్ అయ్యర్ వంటి ఖరీదైన ఆటగాళ్లను కేకేఆర్ విడుదల చేయడం దీనికి కారణం. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ.25.5 కోట్లు మిగిలాయి. అయితే ముంబై ఇండియన్స్ మాత్రం అతి తక్కువ మొత్తంతో వేలానికి వెళ్తోంది. ఆ జట్టు వద్ద కేవలం రూ.2.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ వేలం ద్వారా కేకేఆర్ తమ జట్టును దాదాపు కొత్తగా నిర్మించుకోవడానికి మంచి అవకాశం ఉంది.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన: డీఎస్పీ నల్లపు లింగయ్య



(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)

మక్తల్: రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 1వ తేదీన మక్తల్ పర్యటనకు రానున్న నేపథ్యంలో, భద్రతా ఏర్పాట్లను డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు కలిసి మక్తల్ మండలంలోని గొల్లపల్లి గ్రామ శివారులో ఏర్పాటు కానున్న సీఎం సమావేశ స్థలాన్ని పరిశీలించారు. వేదిక వద్ద బందోబస్తు, హెలిప్యాడ్ ఏర్పాటు, పార్కింగ్ స్థలాలు, భద్రతా పరమైన అంశాలు, ప్రజల రాకపోకల కోసం బ్యారికేడింగ్/ (బి /బి ప్లాన్) వంటి ముఖ్యమైన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సంబంధిత విభాగాలకు సూచించారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండడంతో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయనున్నట్లు డిఎస్పీ తెలిపారు.

## మృతులకు కుటుంబాలకు అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్





కల్వకుర్తి,నవంబర్ 24,అక్షర కలం

కల్వకుర్తి నియోజకవర్గం,కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం,బచ్చలకూర గెలవమ్మ తోటపల్లి గ్రామానికి చెందిన ఆయిలదశరథ0అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ రెండు గ్రామాల మృతుల కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాళ్ళ సురేష్ గౌడ్,కంపిల్లా భీమ్,దారమోని గణేష్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి,వర్కార్ల దేవయ్య, ఐలా శేఖర్ గౌడ్,ఈశ్వరయ్య,వెంకటయ్య,వ ెల్లేష్,రత్నం,కృష్ణయ్య,దేవయ్య,గోపాల్,మల్లయ్య,మల్లేష్,సంజీవ్,పర్వతాలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల ప్రక్రియ పున:పరిశీలన

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:

రాజ్యాంగ నిబంధన, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదికన ప్రకారం ఎస్సి, ఎస్టి రిజర్వేషన్ వారి జనాభా సంఖ్య కంటే తక్కువగా ఉండకూడదని, అదే విధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 సందర్భంలో బిసి డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లాలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న నియమావళి ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. భీమారం మండలంలో ఎస్సి 30.2 శాతం, ఎస్టి 20.15 శాతం (మొత్తం 50.35 శాతం) బిసి 0, కాసిపేట మండలంలో ఎస్సి 21.06 శాతం, ఎస్టి 29.40 శాతం (మొత్తం 50.46 శాతం), బిసి 0, కోటపల్లి మండలంలో ఎస్సి 37.77 శాతం, ఎస్టి 9.63 శాతం (మొత్తం 47.4 శాతం) , బిసి 0, మందమర్రి మండలంలో ఎస్సి 33.41 శాతం, ఎస్టి 16.39 శాతం (మొత్తం 49.8 శాతం), బిసి 0, నెన్నెల మండలంలో ఎస్సి 29.96 శాతం, ఎస్టి 15.20 శాతం (మొత్తం 45.16 శాతం), బిసి 0, ప్రకారంగా నమూనా రిజర్వేషన్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినట్లయితే నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ దాటుతుందని, ఈ కారణంగా వెనుకబడిన తరగతులకు (బిసిలకు) రిజర్వేషన్ల కేటాయింపు జరగడం లేదని తెలిపారు. తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# దశాబ్దాలు గా హస్తానికే హస్తం

- కరుడుగట్టిన కాంగ్రెస్ మహిళ "ఎర్రమ్మ"
- జలగం వెంగళరావు నాటి నుంచే కురసం కుటుంబం
- అనునిత్యం కాంగ్రెస్ కోసమే పాకులాట

అక్షర కలం/ కారేపల్లి:



కారేపల్లి: స్థానిక సంస్థలు ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లు విషయమై ఆలస్యం అయిన క్రమంలో ప్రభుత్వం పాత రిజర్వేషన్ ప్రకారం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు సర్పంచి పదవికి పావులు కదిపిస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీలో ఉత్తమ సేవలు అందించిన వారికే అవకాశం కల్పించాలని ఉద్దేశ్యంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలంలోని ఎర్ర బోడు గ్రామపంచాయతీ సర్పంచి కోసమై ఎస్టీ మహిళ అని నిర్ధారణ మీద ఉన్నది. ఈ క్రమంలో ఎర్రబోడు గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎస్టీ మహిళ ఉన్న నేపథ్యంలో అనునిత్యం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న వారికే అవకాశం కల్పించాలని యోచిస్తున్న క్రమంలో.. ఎర్రబోడు గ్రామంలో దశాబ్దాలు తరబడి కాంగ్రెస్ పార్టీని వీడకుండా నాటి జలగం వెంగళరావు హయాం నుంచే.. కాంగ్రెస్ పార్టీ కోసం ఉన్నత సేవలు అందిస్తున్న కురసం కుటుంబం పైనే ఎర్రబోడు ప్రజలు దృష్టి సారిస్తున్నారు. ఆరు నూరైనా నూరు ఆరైనా.. కురసం కుటుంబం చేస్తున్న ప్రజా సేవలను.. ప్రజలంతా గమనిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సైతం కురసం రాములు సతీమణి కురసం ఎర్రమ్మ పై ఎర్రబోడు ప్రజలు తో పాటు రేవంత్ రెడ్డి దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాష్ట్రంలోనే "నల్గొండ" కు అధికంగా 26.34 కోట్ల వడ్డీ లేని రుణాలు

- స్వయం సహాయక మహిళ సంఘాలకు నేడు 3వ విడత పంపిణీ
- అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో కూడా కార్యక్రమం
- హాజరు కానున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు
- జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి వెల్లడి
- కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని డిప్యూటీ సీఎంకు వివరణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇదివరకే రెండు విడతల్లో వడ్డీలేని రుణాలు పంపిణీ చేయగా, మంగళవారం మరోసారి మూడో విడత పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయనుంది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, డిఆర్డిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ విషయం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఇందిరా మహిళల శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాకు మూడు లక్షల 66,000 చీరలు రాగా, 3 లక్షల చీరలను ఇదివరకే పంపిణీ చేయడం జరిగిందని, సోమవారం రాత్రి వరకు గ్రామస్థాయిలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వడ్డీ లేని రుణాల కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా 26.34 కోట్ల రూపాయలు విడుదల చేయడం పట్ల ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మూడవ విడత వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశించారు.వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఆయా నియోజకవర్గ కేంద్రంలో మండలాలకు, గ్రామ సమాఖ్యల ఓబిఓ లను పిలవాలని, వడ్డీ లేని రుణాల నిధులను సోమవారమే విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులందరిని ఆహ్వానించాలని చెప్పారు. రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకంగా భావించిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం బాగుందని జిల్లా కలెక్టర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం పట్ల ఆయన అభినందించారు. చీరల నాణ్యత బాగున్నట్లు తమకు రాష్ట్ర వ్యాప్తంగా సమాచారం వస్తున్నదని తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ పట్ల మహిళలు సంతోషంగా ఉన్నారని, వారి కళ్ళలో ఆనందం వ్యక్తం అవుతున్నదని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వారిని వ్యాపార పరంగా అభివృద్ధి చేయాల్సి ఉందని, బ్యాంక్ లింకేజీ కింద ఎక్కువ మొత్తంలో రుణాలు, వడ్డీ లేని రుణాలు, చీరల పంపిణీ కొనసాగుతున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, వడ్డీ లేని రుణాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, 3,50,000 మహిళా స్వయం సహాయక సంఘాలకు మూడవ విడతన పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. శాసనసభ సభ్యుల సమక్షంలో వీటిని ఇవ్వాలని తెలిపారు. సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ మాట్లాడుతూ వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ఆర్డీవోలు, ప్రత్యేకధికారుల ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి మండల గ్రామ ఓబి సభ్యులను పిలవాలని, ఈ విషయంపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమానికి వారిని ఆహ్వానించాలని చెప్పారు. జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మాధవి మాట్లాడారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, తదితరులు హాజరయ్యారు.

# కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే హక్కులు

- వందేళ్ల చరిత్ర త్యాగమయం
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ
- జిల్లా సరిహద్దుల వద్ద జాతాకు ఘన స్వాగతం
- సరిహద్దుల నుంచి ఖమ్మం ఇందిరా నగర్ వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలతోనే ప్రజల హక్కులు సాధించబడ్డాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు కమ్యూనిస్టు జాతాకు నేతృత్వంవహిస్తున్న పశ్య పద్మ తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల చరిత్ర త్యాగాలమయమని అనేక మంది పేదల అభ్యున్నతి కోసం, కార్మిక హక్కుల కోసం భూమి, భుక్తి, విముక్తి పోరాటాల్లో అశువులు బాశారని ఆమె తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్మల్ జిల్లా బాసరలో బయలు దేరిన సిపిఐ జాతా సోమవారం జిల్లా సరిహద్దు నాయకన్గూడెం వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా సరిహద్దుల వద్ద సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, నాయకులు కొండపర్తి గోవిందరావు, దొండపాటి రమేష్, పుచ్చకాయల కమలాకర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. వందలాది మోటార్ సైకిళ్లతో ప్రారంభమైన ర్యాలీ కూసుమంచి, పొన్నెకల్, వరంగల్ క్రాస్ రోడ్డు, పెద్దతండా, నాయుడుపేట, బైపాస్ రోడ్డు మీదుగా ఖమ్మంకు చేరుకుంది. ఖమ్మంలో ఏనుగు గాంధీ అధ్యక్షతన జరిగిన సభలో పశ్య పద్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వమే దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఆమె తెలిపారు. సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిందని ఇప్పుడు దేశభక్తి గురించి నీతులు వల్లేవేస్తున్న ఏ ఒక్కరూ నాటి స్వాతంత్ర్య పోరాటంలో లేరని వారి పాత్ర శూన్యమన్నారు. స్వాతంత్ర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధాన్ని విధించారని నిర్బంధాలను సైతం లెక్కచేయక ప్రజల హక్కుల కోసం పోరాడిందన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఈరోజు ప్రజలు అనుభవిస్తున్న హక్కులు, సంక్షేమ పథకాల వెనక కమ్యూనిస్టు పార్టీ త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని కమ్యూనిస్టులతోనే హక్కులు సాధించబడ్డాయని ఆమె తెలిపారు. భారతదేశ నడిబొడ్డున స్వాతంత్ర్య రాజుగా ప్రకటించుకున్న నిజాం రాజు మీర్ ఉస్మాన్అలీఖాన్ పట్ల నాటి పాలకులు సానుకూలంగా ఉంటే నిజాం రాచరికానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిందన్నారు. నిర్బంధాలను సైతం లెక్కచేయక జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరులయ్యారని ఆమె తెలిపారు. భారతదేశం ఒక సంక్లిష్ట రాజకీయ స్థితిని ఎదుర్కొంటుందని పాలక వర్గాలు సంపన్నులకు కొమ్ముకాస్తున్నాయని సంపన్న వర్గాల ప్రతినిధిగా మాత్రమే మోడీ పని చేస్తున్నారని పద్మ తెలిపారు. ఈ దేశానికి ప్రధానిగా కాకుండా కార్పొరేట్లకు ప్రతినిధిగా మోడీ పని చేస్తుండడంతో దేశంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు. మతం ఎజెండాగా సాగుతున్న ఎన్డీఏ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ముగింపు ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహిస్తున్నామని లక్షలాది మందితో నిర్వహించే ఈ సభభవిష్యత్తు రాజకీయాలకు వేదిక కానుందన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జాతాకు నేతృత్వం వహిస్తున్న వలీఉల్లా ఖాద్రి, ఉప్పలయ్య, నరేంద్ర, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, బిజి క్లెమెంట్, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

## వసతుల కల్పనకు కేంద్రం చర్యలు

## సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం

## జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి





**కరీంనగర్ (అక్షర కలం,**

పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## అధికారులో డిప్యూటి సిఎం వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, (అక్షర కలం,**

రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. తాజాగా మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యంలో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శించారు. అక్కా చె÷-లలెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.



# మహిళ స్త్రీ శక్తి చీరల పంపిణీ



**చిట్యాల: : అక్షర కలం (నవంబర్ 24)**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధే ధ్యేయంగా వివిధ సంక్షేమ పథకాలను అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాటం వెంకటేశం అన్నారు. సోమవారం చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో జిల్లా సమైక్య మహిళా అధ్యక్షురాలు ఆవుల మాధవి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి అవకాశం కూడా మహిళలకే ఇస్తున్నారని, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఉచితబస్సు, 500 కే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ చీరలు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లను వివిధ పథకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నాయకత్వంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం ఆశీస్సులతో పెద్దకాపర్తికి 62 ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, అవి పూర్తి అయిన వెంటనే రెండో విడత ఇవ్వడానికి ఎమ్మెల్యే సానుకూలంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కంచర్ల గౌతంరెడ్డి, ఎద్దుల లక్ష్మి, ఏర్పుల శ్రీలత, నీలకంఠ లింగస్వామి, ఏర్పుల నరసింహ, తెల్సూరి సైదులు, సాగర్ల నాగరాజు, ఏర్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

## రెండేళ్లలో 720 మంది రైతుల ఆత్మహత్య

## కవిత తనపై ఎందుకు విమర్శలు చేస్తోందో

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం

**వనపర్తి, (అక్షర కలం,**

రైతుల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు పూర్తి చేసుకోబోతోందని.. ఈ కాలంలో 720 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సోమవారం వనపర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 10 శాతం పనులు పూర్తి చేస్తే అయిపోతుందని.. కానీ పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకుండా తనపై దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఒక్కసారి కూడా కవితపై పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు తనపై సోషల్ మీడియాలో కావాలనే బ్లేమ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఎవరిని సంతోషపెట్టాలని తనపై ఎందుకు దూర్భాషాలాడుతుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కక్ష పూరితంగా ఎవరి మీద కేసులు పెట్టించ లేదన్నారు. ఒక వేళ అలా ఏమైనా ఉంటే నిరూపించాలని అంతేకాని అసత్య ఆరోపణలు చేయవద్దని కవితకు సూచించారు. తాను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించానని గుర్తు చేశారు. కానీ వాటిని తాను ప్రచారం చేసుకోలేదన్నారు. తాను గతంలో న్యాయవాదిగా ఉన్నప్పుడు పెబ్బేరు సంత భూమి విషయంలో 2003, 2007లో పూజారులకే చెందుతుందని తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. కానీ తాను కబ్జా చేశాననడం అసత్య ప్రచారమన్నారు. పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా తాను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశానంటూ కవిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. తమ పార్టీ ఇప్పుడు అధికారంలో లేదని.. తనపై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలంటూ ప్రత్యర్థులకు ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సైతం కేసీఆర్‌ను కానీ.. ఆయన పార్టీ జెండాను కానీ వదల లేదన్నారు. తండ్రి వయస్సు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటికి పిలిపించుకుని మాట్లాడుతున్నావంటూ కవితపై నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమలాంటి నలుగురు, ఐదుగురిపై విషం చిమ్ముతున్నావని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

# తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైకాపా

## ఆనాటి బోర్డు అకృత్యాలతో కల్తీలడ్డూ వ్యవహారం


## ఎక్స్ వేదికగా వార్తను పోస్టో చేసని పవన్ కళ్యాణ్

**అమరావతి, (అక్షర కలం,**

వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై ఓ



ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019-24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదువులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు. వారందరి నమ్మకాన్ని గత పాలక మండలి వమ్ము చేసింది. మన విశ్వాసాల్ని విచ్ఛిన్నం చేసిందని పవన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.



# సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో ప్రమాద ఘటన:

## విచారం వ్యక్తం చేసిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర:

**హైదరాబాద్:**

సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ హాస్పిటల్‌లో జరిగిన ప్రమాద ఘటనపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు.ఘటనపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఘటనలో ఇప్పటివరకూ ఒకరు మరణించినట్టుగా, నల ుగురు గాయపడినట్టుగా అధికారులు తెలిపారు.గాయపడిన వారికి మెరుగైన చికిత్స అం దించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఘటనలో మరణించిన వ్యక్తి ఆత్మకు శాంతి చేకూ రాలని, అతని కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని మంత్రి భగవంతున్ని ప్రార్థించారు.హైదరాబాద్ డీఎంహెచ్‌వో, డాక్టర్ వెంకట్ ని తక్షణమే హాస్పిటల్‌కు వెళ్లాలని మంత్రి ఆదేశించారు. ఈ మేరకు డీఎంహెచ్‌వో వెంకట్ హాస్పిటల్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం

## సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

## స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

**ముంబై,**

సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.

# రొమాంటిక్‌తో పాటు....యాక్షన్ హీరో

## ఎన్నో హిట్ చిత్రాలు ధర్మేంద్ర సొంతం

**ముంబై,**

బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర యాక్షన్ హీరోగానే కాదు.. ఆయన రొమాంటిక్ అపీల్‌తోనూ ప్రేక్షకుల్ని థ్రిల్ చేశాడు. ఆరు దశాబ్దాల ఫిల్మ్ కెరీర్‌లో ఎన్నో హిట్స్ సాంగ్స్‌లో నటించారు ధర్మేంద్ర. అతని సుదీర్ఘ కెరీర్‌లో సుమధురమైన గీతాలు ఎన్నో ఉన్నాయి. ధర్మేంద్ర నటించిన ఆల్ టైం హిట్ సాంగ్స్ కేటగిరీలో లోఫర్ చిత్రంలోని పాట నిలుస్తుంది. ఓ ఆజ్ మౌసమ్ బడా బేహిమాన్ హై అంటూ సాగే పాటలో ధర్మేంద్ర తన యాక్టింగ్ స్కిల్స్‌తో థ్రిల్ పుట్టిస్తాడు. లవర్ బాయ్ రోల్‌ను చాలా డిఫరెంట్‌గా పర్ఫార్మ్ చేశాడు. పాటలో ఉన్న సాహిత్యాన్ని తన హావభావాలతో ధర్మేంద్ర పలికించిన తీరు ఇప్పటికీ బాలీవుడ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. 1973లో లోఫర్ చిత్రం రిలీజైంది. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ ఆ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందించారు. ఆ పాటను ఆనంద్ భక్షీ రాశారు. ఆ వండర్‌ఫుల్ సాంగ్‌ను పాడింది మహమ్మద్ రఫీ. తన స్వరంతో రఫీ ఆ సాహిత్యంలోని అద్భుతాన్ని చూపించారు. ఇక ధర్మేంద్ర మాత్రం తన నటనతో అందమైన పదాలు పలకలేని భావాన్ని వ్యక్త పరిచారు. చాలా డెప్త్‌గా ఉండే ఆ పాటను.. తన కంటి కదలికలతో ..చాలా స్మూత్‌గా నటిస్తూ ధర్మేంద్ర అప్పటి ప్రేక్షకుల్ని విశేషంగా ఆకర్షించాడు. ఆ క్యారెక్టర్‌లో ఉన్న గాఢత్వాన్ని చాలా నేచురల్‌గా నటిస్తూ ఆ పాటలో ప్రజెంట్ చేశారు. సైలెంట్‌గా వేదనకు గురవుతున్న ఆ భావాన్ని ధర్మేంద్ర తన నటనతో వ్యక్తం చేసిన తీరు అనిర్వచనీయం. ఆనెవాలా కోహీ తూఫాన్ హై అంటూ ఆయన తన యాక్టింగ్‌తో ఆ పాటకు వన్నెతెచ్చారు. 1977లో రిలీజైన డ్రీమ్‌గర్ల్ చిత్రంలోని కిసీ షాయర్ కి గజల్ డ్రీమ్‌గర్ల్ అంటూ సాగే పాట ధర్మేంద్ర కెరీర్‌లో మరో హైలెట్. ఈ ఫిల్మ్‌లో డ్రీమ్‌గర్ల్ పాత్రను హెమామాలిని పోషించింది. అయితే ధర్మేంద్ర, హేమా మాలినీ మధ్య రొమాంటిక్ కెమిస్ట్రీ ఈ ఫిల్మ్‌లో చూడవచ్చు. పల్ పల్ దిల్ కీ పాస్(బ్లాక్ మెయిల్, 1973), హమ్ బెవఫా హర్‌గిజ్ నా తే(షాలిమార్, 1978), ఆప్‌కీ నజరోన్ నే సంజా(అన్‌పడ్, 1962), అబ్ కీ సాజన్ సావన్ మే(చుప్కే చుప్కే(1975), యే దిల్ తుమ్ బిన్ లత్తా నహీ(ఇజ్జత్, 1968), సాతియా నహీ జానా కీ జీ నా లగే(ఆయా సావన్ జూమ్ కే, 1969), యే దోస్తీ హమ్ నహీ తోడేంగే(షోలే, 1975), ఓ మేరీ మెహబూబా(ధరమ్ వీర్, 1977), మై జాత్ యమ్లా పగ్లా దీవానా(ప్రతిజ్ఞ, 1975), అరే రఫా రఫా దేకో(కహానీ కస్మత్ కీ, 1973), జిల్‌మిల్ సితారో కా ఆంగన్ హోగా(జీవన్ మృత్యు, 1970), కల్ హి హసీన్ ములాకత్ కే లియే(చారల్, 1976), కో హసీనా జబ్ రూత్ జాతి హై(షోలే, 1975) లాంటి ఎన్నో హిట్ సాంగ్స్‌లో ధర్మేంద్ర నటించారు.

# తిరుమల ఘాట్ రోడ్డు కారు బోల్తా

## స్వల్ప గాయాలతో బయపడ్డ భక్తులు

**తిరుమల (అక్షర కలం,**

తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో కారు బోల్తాపడి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కారులోని భక్తులు స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలుస్తోంది.తిరుమల మొదటి ఘాట్ రోడ్డులోని రెండో కిలోమీటర్ మైలురాయికి సమీపంలో ఈ ఘటన జరిగింది. కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో అదుపుతప్పిన కారు పక్కన ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో కారు పల్టీలు కొట్టి తలకిందులుగా పడిపోయింది.కారులో ఉన్న నలుగురు ప్రయాణికులను తమిళనాడుకు చెందిన భక్తులుగా గుర్తించారు. అయితే కారులో వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ ప్రమాదం కారణంగా ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారు బోల్తా పడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో తిరుమల వెళ్లే భక్తుల వాహనాలకు మరింత ఆలస్యం ఏర్పడింది. ఈ ఘటనపై స్పందించిన అధికారులు వెంటనే ట్రాఫిక్ సమస్యను తీర్చారు. గాయపడిన భక్తులను ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. కారు బోల్తా పడింది. బ్రేకులు ఫెయిల్ కావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. దీనంతో ఘాట్ రోడ్డు పై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. కారులో తమిళనాడు భక్తులు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. కారులోని వారంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం .

- సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి.



(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)

మరికల్: మరికల్ మండల కేంద్రంలోని స్థానిక ఎస్ సి వాడ లో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగండ్ల నాగప్ప, సతీమణి అయిన నల్లగండ్ల కిష్టమ్మ మరణించడం జరిగినది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న , సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత, నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఎస్. సూర్య మోహన్ రెడ్డి ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి 5000 వెల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగినది. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె. ఆంజనేయులు , చెన్నయ్య,తిర్మలయ్య, సీమ గోపాల్, పొలెమోని రామకృష్ణ, ట్రైసన్ రఘు, బోయ వెంకటేష్,సీమ కమల్, ఆంజప్ప బోయ రాములు, శివ, సుదర్శన్ రెడ్డి, రఘు యాదవ్, బోయ రఘు, సద్దాం, బాబు తదితరులు నివాళులు అర్పించడం జరిగినది.

# వడ్డీ లేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి....

- ఒకే రోజు జిల్లా లోని మహిళలకు 8.80 కోట్ల రూపాయల వడ్డీ డబ్బులు విడుదల....

- మహిళా సాధికారితే ప్రభుత్వ ధ్యేయం....

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, నవంబర్ 24(అక్షర కలం):-

వడ్డీ లేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని, మహిళా సాదికారిత ప్రభుత్వ ప్రధాన ద్వేయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్



కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,37,438 మంది స్వయం సహాయక బృందాల లో అర్హులైన మహిళలకు వడ్డీ లేని రుణాలకింద 8 కోట్ల 80 లక్షల వడ్డీని బ్యాంకు లీ%శీ%కేజీ పై మహిళల అకౌంట్లో పండుగ వాతావరణం ల రేపు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత



అధికారులను ఆయన ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ వడ్డీలేని రుణాలు మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో మహిళలు ముందుకు రావాలని ఆయన సూచించారు. 2023- 24 సంవత్సరానికి 8.68 కోట్ల, 2024 - 25 సంవత్సరానికి 13.01 కోట్ల రూపాయ తో కలుపుకొని రేపు ప్రభుత్వం విడుదల చేస్తున్న 8.80 కోట్ల వడ్డితో మొత్తం 30 కోట్ల 40 లక్షల వడ్డీ డబ్బులు వడ్డీలేని రుణాల పథకం కింద మన జిల్లాలో మహిళలకు ఇప్పటివరకు అందాయన్నారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికే కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుంది.... ఎస్.సూర్య మోహన్ రెడ్డి






(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)

మరికల్: మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి అన్నారు. మరికల్ మండల కేంద్రంలో సోమవారం జిన్నారం రోడ్డుకు గల సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి మహిళ చదువుకునేలా స్వయం సహాయక సంఘాల సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి నియోజకవర్గంలోని ప్రతి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, తహసీల్దార్ రాంకోటి, ఆర్ఎస్ సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో పృథ్వీరాజ్, ధన్వాడ సింగిల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మరికల్ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ గొల్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు వినతమ్మ, ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు హరీష్,రామన్ గౌడ్, గూపా చెన్నయ్య, అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్, రఘు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు....

కొల్చారం,నవంబర్ 24(అక్షర కలం):-

సాయంత్రం వాహనాల తనిఖీలు తప్పనిసరి.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి. గ్రామాల్లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఆవరణ పరిశుభ్రతపై సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పనితీరు గురించి కూడా ఎస్‌హెచ్ఓ నుండి వివరాలు



తెలుసుకున్నారు. ప్రతిరోజూ సాయంత్రం వాహనాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు.విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలని, మండలాలు మరియు గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలు, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై సమగ్ర సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, వుమెన్ హరాస్మెంట్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ జర్జ్, కొల్చారం ఎసై అహ్మద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి... జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:

ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.



మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతానికి చెందిన అల్లి లచ్చయ్య తనకు వేంపల్లి శివారులో గల పట్టా భూమిలో ఇబ్బందికరంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను మరొక చోటికి మార్చాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు అనిల్ తమ గ్రామంలో దాదాపు 800 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి ధాన్యం సాగు చేస్తున్నామని, తాము ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా చేస్తున్న భవన నిర్మాణం పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులో 2021- 25 విద్యా సంవత్సరాలలో జరిగిన బిఎఎస్ లో సీట్లు పొందిన విద్యార్థుల జాబితా పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రతినిధి నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ తన దరఖాస్తులో స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లాలో రిజర్వేషన్ ప్రకారం బిసి లకు స్థానాలను కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాను సందర్శించిన జి. ఎం చీఫ్ సెక్యూరిటీ లక్ష్మీనారాయణ

మందమర్రి/ చెన్నూర్ నవంబర్ 24 అక్షర కలం ప్రతినిధి:-

మందమర్రి ఏరియాను సందర్శించిన జి.ఎం చీఫ్ సెక్యూరిటీ లక్ష్మీనారాయణకి జి.ఎం ఎన్. రాధాకృష్ణ సోమవారం మొక్కను అందచేసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణికి సుదీర్ఘ కాలం పాటు సేవలు అందించి ఈనెల పదవీ విరమణ పొందబోతున్న సందర్భంగా వారు సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగి కి అనివార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డివైపిఎం ఆసిఫ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సందీప్, కార్తీక్, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ విస్తృత సమావేశాలను విజయవంతం చేయండి-రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి



అక్షరకలం - నల్గొండ టౌన్

నవంబర్ 30న తిప్పర్తి మండల కేంద్రంలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాల గోడ పత్రికను నల్గొండ జిల్లా కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30న తిప్పర్తి మండల కేంద్రంలో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ విస్తృత సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశాలలో ప్రభుత్వ విద్య బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 33 మండల శాఖలు 2 టౌన్ శాఖలతో కలిపి మొత్తం 35 శాఖలో ఆడిట్ పూర్తి చేసుకొని చర్చలలో పాల్గొంటారని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, పిఆర్సి సాధనకు భౌవిష్యత్తు కార్యాచరణ ఈ సమావేశాల్లో రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పిన్నం వీరా చారి, జిల్లా కార్యదర్శులు నలపరాజు వెంకన్న, కొమర్రాజు సైదులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, సభ్యులు నరసింహ మూర్తి, విఓటిటి జిల్లా కన్వీనర్ దాసరి ప్రభాకర్, బాధ్యుల పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా... బుసిరెడ్డి సేవలు

- ప్రజా సేవలో బుసిరెడ్డి పాండన్న...

- నిరుపేదలను అక్కున చేర్చుకొని ఆర్థిక సహాయాలు అందజేత..

అక్షర కలం నాగార్జునసాగర్

ప్రజా సేవలో సమాజ సేవకుడు బుసిరెడ్డి ఫౌండేషన్ స్థాపకుడు బుసిరెడ్డి పాండన్న ముందుంటున్నాడు.మండల కేంద్రంలోని నిరుపేదలను ఆయన అక్కున చేర్చుకుని ఆర్థిక సహాయాలు అందజేస్తున్నారు.నియోజకవర్గంలోని తండాలు,గ్రామాలలోని నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాలు అందిస్తూ బాసటగా నిలుస్తున్నారు.ఇప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకతీతంగా ఆర్థిక సాయాలు అందిస్తూ తన మానవత దృక్పతాన్ని చాటుకుంటున్నాడు.బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల పక్షాన నిలుస్తున్నాడు.నియోజకవర్గం వ్యాప్తంగా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సాయం అందిస్తూ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు.నూతన వధూవరులకు పాండన్నా పెళ్లి కానుక,నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత చదువుకు బుసిరెడ్డి పాండన్న ప్రోత్సాహం అందిస్తున్నారు.వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు.మహిళలకు ఆర్థిక చేయూతతో పాటు గ్రామాలలో ప్రతి పేదవానికి తోడ్పాటుగా ఉంటూ



వినూత్న పథకాలను ప్రవేశపెట్టి ప్రజలతో మమేకమవుతున్నారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలోని బడులు,దేవాలయాలతో పాటు ఏ ఇంటిలో ఆపద వచ్చిన ముందు వరుసలో నిలబడి అండగా ఆపన్న హస్తంగా ఉంటున్నాడు.అయ్యప్ప స్వాములకు అల్పాహారాలు అందిస్తూ పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలోని ప్రజల కష్టాలు తీర్చేందుకు రోడ్డు మరమ్మతులు చేపడుతున్నారు.రైతులకు నానో యూరియా పంపిణీ,పంటలకు డ్రోన్ తో మందుల పిచికారి వంటి సరికొత్త పద్ధతులను సొంత ఖర్చులతో అందిస్తూ , వరి కోతలకు వెళ్లే రైతు కూలీలకు లంచ్ బ్యాగులు అందిస్తున్నారు.నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా మరణించిన మృతదేహాలకు అంతిమ సంస్కారాలకు ఆత్మ భరోసా



అందిస్తూనే.. ఫౌండేషన్ ద్వారా వారి బంధువులకు ఆత్మీయ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామాలలో ఇప్పటికే లక్షలు ఖర్చు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బుసిరెడ్డి పాండన్నను నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రశంసిస్తున్నారు..

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన నూతన ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్

**నాగర్ కర్నూల్,నవంబర్ 24, అక్షరకలం**



నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీ (సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్) గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్ ఐపీఎస్,సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.జిల్లా కోర్టు సముదాయంలోని ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ, న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితి,నేరాల నియంత్రణ, కోర్టు సంబంధిత కేసుల పురోగతి వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.జిల్లాలో చట్టాన్ని,న్యాయాన్ని కాపాడటంలో పోలీస్ శాఖ, న్యాయవ్యవస్థ కలిసికట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకతను ఇరువురు నొక్కిచెప్పారు.నూతన ఎస్పీ డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్ మాట్లాడుతూ,,ప్రజలకు సత్వర న్యాయం అందించడంలోన్యాయవ్యవస్థకు పోలీస్ శాఖ పూర్తి సహాయసహకారాలు అందిస్తుంది.కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా చూడటం ద్వారా నేరాలను అదుపు చేయవచ్చు.శాంతిభద్రతల పరిరక్షణే మా ప్రథమ కర్తవ్యం" అని ఆయన పేర్కొన్నారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ రమాకాంత్ స్పందిస్తూ,నూతన ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేసినప్పుడే న్యాయవ్యవస్థ కూడా వేగంగా తీర్పులు ఇవ్వగలదని,ఈ రెండు వ్యవస్థల మధ్య సమన్వయం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## గోదాటి సూరమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే, మరియు ఎమ్మెల్సీలు

**అక్షర కలం మిర్యాలగూడ**

మిర్యాలగూడ టౌన్ సాయినాథ్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ మహిళా మాజీ అధ్యక్షురాలు గొదాటి సూరమ్మ ముదిరాజ్ ఈదులగూడెం వారి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ ప్రచార రాష్ట్ర కన్వీనర్ నల్లగొండ రమేష్ నేత, మరియు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, చిలుకూరి బాలు, ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిత్రం ఉమా, గోదాటి వెంకన్న, సక్కమ్మ, నాగలక్ష్మి, బుచ్చమ్మ, భాష బోయిన నాగలక్ష్మి, భాష బోయిన అంతయ్యా, కోట్ల సైదులు మరియు ముదిరాజ్ సంగం నల్లగొండ జిల్లా నాయకులు ఔదార్పుమురళి, కోట్ల సునీతా దేవి, ముదిరాజ్ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు మరియు నల్లగొండ జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు. సుగుణయ్యా, కొల్లిసరస్వతి, రిపోర్టర్ జానీ, సంగిరెడ్డి రాంరెడ్డి, మర్రి పద్మావతి, కోట్ల కమలమ్మ, కోట్ల రాజవర్ధన్, కోట్ల శోభ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన బిజెపి నాయకులు



**కల్వకుర్తి,నవంబర్ 24,అక్షర కలం**



బిర్సా ముండా 150వ జయంతిఉత్సవాలను అమరాబాద్ మండలంలోని చెంచుగుడాలలోనిర్వహిం చడానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుఎన్ రామచందర్ రావుని భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు,కార్యకర్తల సమక్షంలో కొత్త చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్,నాగర్ కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్షులు వేముల నరేందర్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ ఎన్.ఎం కల్వకుర్తి తాలూకా ఇంచార్జ్ యేన్నం శేఖర్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్,సూర్య కృష్ణ గౌడ్,జంగయ్య యాదవ్, పాలకూర రవి గౌడ్,బీజేవైఎం నాయకులు ధన్నోజు నరేష్ చారీ,వెల్దండ మండల అధ్యక్షులు యాదగిరి,పి ఏ సీ యస్ వైస్ చైర్మన్ శ్యామ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్,జంపులశ్రీను,దామర్ల శేఖర్, తోడేటి అరవింద్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, శ్రీకాంత్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికార పార్టీసోషల్ మీడియా కన్వీనర్‌గానాగరాజు నియామకం

**కల్వకుర్తి,నవంబర్ 24,అక్షర కలం**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగర్ కర్నూల్ జిల్లాకల్వకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా వడ్డేమాన్ నాగరాజు నియమితులయ్యారు.ఈ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,,పార్టీ మార్గదర్శకుడు తీన్మార్ మల్లన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు,బీసీ సమాజ శక్తీకరణ లక్ష్యాలతో పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తాననితెలిపారు.సోషల్ మీడియా ద్వారా ప్రజలకు పార్టీ సిద్ధాంతాలు, అభిప్రాయాలు చేరేలా శక్తివంతమైన వేదికను ఏర్పరచి,కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ ఆలోచనలు విస్తృతంగా ప్రాచుర్యం పొందేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ ఆవశ్యకతను ప్రజలకు చేర్చడమే తన ప్రధాన లక్ష్యమని వడ్డేమాన్ నాగరాజు పేర్కొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన నియామకాన్ని స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక యువతను రాజకీయ రంగంలోకి తీసుకువచ్చే దిశగా సోషల్ మీడియా వేదికను బలోపేతం చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## కుమ్మరుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేయాలి

**చిట్యాల : అక్షర కలం ( నవంబర్ 24 )**

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కుమ్మర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి సంఘ అభివృద్ధి కోసం పాటుపడాలని కుమ్మర్ల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు తాడూరి చంద్రం డిమాండ్ చేశారు. సోమవారం చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుమ్మర్ల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని అన్నారు వారి హక్కుల సాధించుకోవడం కోసం ఐక్యంగా ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మిడిదొడ్డి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా మిడిదొడ్డి సైదులు, ఉపాధ్యక్షులుగా మిడిదొడ్డి శైలేందర్, సహాయ కార్యదర్శిగా మిడిదొడ్డి విజయ్, కోశాధికారిగా గోపాల్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..



## అయ్యప్ప దేవాలయంకు శంకుస్థాపన చేసిన గుత్తా అమిత్ రెడ్డి



**చిట్యాల: అక్షర కలం ( నవంబర్ 24 )**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల మరియు వెంబావి గ్రామాల సరిహద్దు (బోడ గుట్ట) ప్రాంతం లో నిర్మించనున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణంలో భాగంగా భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి దయ ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమమం లో అయ్యప్ప స్వాములు, గురు స్వాములు, మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ ఫోలగోని స్వామి ,సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, ఉయ్యాల లింగయ్య, పట్ల జనార్ధన్ ,జనపాల శ్రీను ,పాకాల దినేష్, కురుపటి లింగయ్య ,ఉయ్యాల లింగయ్య ,మేడబోయున శ్రీను, అనంతుల శంకర్,వసుకుల స్వామి, జనపాల జానయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుడిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి నవంబర్ 24 అక్షర కలం ప్రతినిధి:-**

మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన పిన్నింటి రఘునాథ రెడ్డి ని మందమర్రి మండలం గద్దె రాగడి లోని తమ నివాసం లో మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ రాష్ట్ర, చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని, రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందనాన్నరు. కార్యక్రమంలో మందమర్రి పట్టణ యూత్ నాయకులు రాయబారపు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ బియ్యపు రవి, కిరణ్, ఒజ్జ గణేష్, చోటు, ధనుక్ రాజేష్, రేగుంట కిరణ్, మేర్గు సతీష్, మణిదీప్, సాయి కిరణ్, ప్రదీప్, యాసిన్, పార్థు, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)**

మక్తల్ నియోజకవర్గం: నర్వ మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశానుసారం.. ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్వ మండల ఎంపీడీవో శ్రీనివాస్, మండల తహసిల్దార్ మల్లారెడ్డి, మండల ఎపిఎం చంద్రశేఖర్ , నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ , ఏఎంసి వైస్ ఛైర్మెన్ డి కృష్ణారెడ్డి , మండల నాయకులు మాదిరెడ్డి



రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరణప్ప ,మరియు లంకాల మహేష్ , ఏఎంసి డైరెక్టర్ మార్కా నరేష్ ,మండల నాయకులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,గొల్ల వెంకటేష్,యాంకి జనార్దన్ రెడ్డి,మరియు మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24:**



జిల్లా కేంద్రంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని చేపట్టిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం వైద్యరంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చి మొక్కల తొలగింపు

### – ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేసిన మందమర్రి ఎస్సై రాజశేఖర్

**మందమర్రి నవంబర్ 24 అక్షరకలం ప్రతినిధి:-**

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా, మందమర్రి పోలీసులు సోమవారం చిర్రకుంట, సారంగపల్లి గ్రామపంచాయతీ గ్రామాల పరిధిలో గల బీటీ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల వలన రహదారి వెడల్పు తగ్గిపోయి, ఎదురెదురుగా వచ్చే వాహనదారులకు దృష్టి తగ్గి, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని గుర్తించిన పోలీసులు ఈ కార్యాచరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సారంగపల్లి, చిర్రకుంట గ్రామాల ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొని, పోలీసులకు సహకరించారు. ఈ సందర్భంగా మందమర్రి ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మందమర్రి– ఆవడం, చిర్రకుంట బీటీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను ప్రజల సహాయంతో తొలగించడం జరిగిందని, తద్వారా రోడ్డు వెడల్పును పునరుద్ధరించి, రోడ్డు ప్రమాదాలును నివారించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపల్లి, చిర్రకుంట గ్రామ ప్రజలకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల



బాధ్యత మాత్రమే కాదని, దీనికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం, అంకితభావం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రమాదాల నివారణ కోసం ఎస్సై రాజశేఖర్ ప్రజలకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. రోడ్లపై నిర్ణీత వేగ పరిమితిని పాటించడం అతి ముఖ్యమని, అతి వేగం ప్రాణాలకు ప్రమాదకరం. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనం నడపవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. అదనంగా, వాహనదారులు తమ డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్ వంటి అన్ని వాహన పత్రాలను ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, రహదారి మలుపు ప్రదేశాలలో మరింత అప్రమత్తంగా, నెమ్మదిగా వెళ్లాలని ఆయన కోరారు.

# అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు



**అక్షర కలం/భద్రాచలం**

అక్రమంగా గ్రావెల్ మట్టి ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలో అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు భారీగా పెనాల్టీ విధించారు. ఈ సందర్భంగా ధనియాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం పట్టణ శివారులో అక్రమంగా గోదావరి గర్భం నుంచి ఇసుకను తోడుతున్నారనే సమాచారంతో ఇటీవల ట్రెంచ్ కొట్టడం జరిగిందని, అదేవిధంగా అనుమతులు లేకుండా గ్రావెల్ మట్టిని రవాణా చేస్తున్నారని సమాచారం అందడంతో ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. కావున అక్రమంగా మట్టిని, ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయనహెచ్చరించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి.. గడ్డం స్వామి

**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం పట్టణ వ్యాప్తంగా ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫారాలను తొలగించాలని శిధిలవస్థకు చేరిపై వంగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు నివాస ప్రాంతాలలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి టెక్నికల్ ఏఈ రోహిణి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ అశోక్ నగర్ కొత్త కాలనీలో కేవలం నాలుగడుగుల ఎత్తులోనే విద్యుత్ ట్రాన్స్ఫారం ఉండటం వల్ల గేదెలు విద్యుత్ ప్రమాదం కు గురై మరణిస్తున్నాయని చిన్నపిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ట్రాన్స్ఫారాన్ని ఎత్తు పెంచాలని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా కొత్త కాలనీలో ముప్పై సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయి విరిగిపోవటానికి సిద్ధంగా ఉన్నాయని వాటి స్థానంలో కొత్త స్తంభాలు వేయాలని డిమాండ్ చేశారు. రాజుపేట కాలనీలో ఇండ్ల మీద నుండి విద్యుత్ లైన్ లు ఉండటం కరెంటు పోల్ ఇరిగిపోవటం వంటి సమస్యలు ప్రజల్ని వేధిస్తున్నాయని వెంటనే విద్యుత్ శాఖ అధికారులు రాజుపేట కాలనీలో పర్యటించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి సోమవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ప్రజా దర్బారు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు పన్నెండుగంటల అవుతున్న ఒక అధికారి కూడా అందుబాటులో లేరని ప్రజాపాలనంటే ఇదేనా అని గడ్డం స్వామి ప్రశ్నించారు.

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఉచిత విద్యుత్ అందించాలి**

**సిపిఐ ఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు**

ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించిన వారికి డబుల్ బెడ్ రూములు ఇచ్చి విద్యుత్ బిల్లులు మాత్రం రెండు మూడు వేల రూపాయలు వసూలు చేయటం దుర్మార్గమని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత కరెంటు అందించాలని సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డిమాండ్ చేశారు. కరకట్ట పరిసర ప్రాంతాలలో పూరి గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు ముంపు పేరుతో తమ ఇళ్లను తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన ప్రభుత్వ అధికారులు విద్యుత్ బిల్లులు మాత్రం వేల రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యుత్ బిల్లులు సైతం లబ్ధిదారుల పేరు మీద రాకుండా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పేరు మీద రావటం ఏమిటని ఆయన ప్రశ్నించారు. వెంటనే లబ్ధిదారుల పేరు మీద విద్యుత్ బిల్లులు ఇవ్వాలని ప్రతి ఒక్కరికి ఉచిత విద్యుత్ అందించాలని కోరారు. భూపతి రావు కాలనీలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న నిరుపేద మహిళ ఇంటికి విద్యుత్ లైన్లు అడ్డుగా ఉంటే తొలగించమని ఎన్నిసార్లు అభ్యర్థించిన అధికారి స్పందించడం లేదని ఆ కారణంతో పేదింటి మహిళ ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోకుండా నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వెంటనే ఇండ్ల మీద నుంచి ఉన్న విద్యుత్తు లైను తొలగించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని



గొప్పలు చెప్పుకునే విద్యుత్ శాఖ అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని వెంకట్రామారావు, కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి,జీవనజ్యోతి, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన,ఝాన్సీ, చెన్నూరు వెంకటరమణ, హైమావతి, రమణ, కాకా రమణ, ు పాల్గొన్నారు,

# పేదల పాలిట వరం ..సీఎం రిలీఫ్ ఫండ్,

**కల్వకుర్తి,వెల్దండ,నవంబర్ 24,అక్షరకలం**

కల్వకుర్తి:-నాగర్ కర్నూల్ జిల్లావెల్దండమండలం బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ చెక్కు అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానోతోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వెల్దండా మండలం అంకమోనీకుంట గ్రామానికి చెందిన సంజయ్ రెడ్డి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం గోలి శ్రీనివాస్ రెడ్డిసహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 37,500/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.ఈకార్యక్రమంలో వెల్దండమాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,కలకొండ మాజీ సర్పంచ్ పవన్ కుమార్,వెల్దండా మాజీ ఉప సర్పంచ్నిరంజన్,తలకొండపల్లి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ సుభాష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట్రావు, ఐటీడీఏ పిఓ. బి.రాహుల్





**అక్షర కలం/భద్రాచలం**

ప్రతిరోజుదైనందనకార్యక్రమాలలో భాగంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ప్రజలు వివిధ పనులు చేసుకుంటూ శారీరకంగా మానసికంగా అలసిపోయి ఉన్న శరీరాన్ని, మనసును ప్రశాంతత చేకూర్చడానికి ఓపెన్ జిమ్ లు ఎంతగానో ఉపయోగపడతాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం నాడు ఉదయం భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం మరియు ఎంపీడీవో ఆఫీస్ వెనుక ఉన్న ప్రకృతి వనంలో ఓపెన్ జీమ్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, ప్రజలకు, వ్యాపారస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వ్యాయామం చేసుకోవడం వలన శరీరానికి మనసుకు మెదడుకు ప్రశాంతత చేకూర్చడానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రజలు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని వారు సూచించారు. అలాగే ప్రతిరోజు తీసుకునే ఆహార నియమాలలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి సమతుల్య ఆహారము తీసుకుంటే ఎటువంటి ఆరోగ్య సమస్యలు అనేవి దరిచేరవని అన్నారు. నిత్యం గిరిజనుల సంక్షేమం కొరకు పాటుపడుతున్న ఐటీడీఏ పీవో రాహుల్ మరియు భద్రాచలం ప్రజలకు అందుబాటులో ఉండి భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును పట్టణ ప్రముఖులు అభినందిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న అపరిష్కృత సమస్యల సాధనకై 30 గంటల నిరాహారదీక్ష కు అనుమతి కోరుతూ ఏసీపీ రమణమూర్తి కి వినతి పత్రం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం : మార్చ్ 2024 నుండి రిటైరైన ఉద్యోగ ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన పెన్షన్ ప్రయోజనాలను చెల్లించకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న తరుణంలో పిఆర్టియు పెన్షన్ ప్రయోజనాలను టీఎస్ రాష్ట్ర శాఖ ఆదేశానుసారం పదవి విరమణ ప్రయోజనాలు , జిపిఎఫ్సొమ్ము , పెండింగ్ లో ఉన్న 5 డీఏ లను , పెండింగ్ బిల్స్ మంజూరి, 2023 పి ఆర్ సి ప్రకటన , జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో పెండింగ్ సమస్యల పరిష్కారం నిమిత్తం ఈనెల 27 ఉదయం 8:00 గంటల నుండి 28 సాయంత్రం 05:00 గంటల వరకు కొత్త కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద దర్నా శిబిరంలో 30 గంటల నిరాహారదీక్షకు అనుమతించ వలసిందిగా కోరుతూ ఏసీపీ రమణమూర్తి కి వినతి అందించారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ ఖమ్మం జిల్లా శాఖ జిల్లా అధ్యక్షులు కట్టా శేకర్ రావు , మాజీ జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .

# మాదాసి కురువలకు ఎస్సీ కుల పత్రాలు ఇవ్వాలి

**సిహెచ్ విజయ్ కుమార్ మాదాసి కరువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, ప్రతినిధి, నవంబర్ 24)**

నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం మాదాసి కురువ ఎస్సి సంఘం చలో కలెక్టరేట్ కార్యక్రమం కంటే ముందు అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ విజయ్ కుమార్ పూలమాల వేస్తూ అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించి మాదాసి కురువలకు ఎస్సీ కుల ధ్రువపత్రాలు ఇవ్వాలని డిమాండ్తో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కు వినతి పత్రం ఇచ్చిన మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించి, స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీకమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయకుండా రెవెన్యూ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా మరియు అమానవీయంగా వ్యవహరిస్తున్నారని మాదాసి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ విజయ్ కుమార్ ఆరోపించారు, మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం విజ్ఞప్తిచేస్తూ రెవెన్యూ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి మాటలకు గౌరవం ఇచ్చి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు తక్షణం జారీ చేయాలని కోరుతున్నారు అలాగే కులపత్రాల జారీని కోనసాగించకపోతే మదాసి కురువ మదారి కురువ సంఘం ఉద్యమం మరింత ఉదృతం చేస్తుందని హెచ్చరించింది లేనిచో ఈ నిర్లక్ష్యం వలన రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం రెవెన్యూ అధికారుల పెనే మిగులుతుందని సంఘం స్పష్టం చేసింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి హొదాలో కొల్లాపూర్ సభలో రెవెన్యూ అధికారులు కలెక్టర్లు సభా వేదిక పైనే ఉన్న సమయంలో మదాసి కురువలు మదారి కురువలు విద్యలో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని తమ ఆకంక్షను వ్యక్తం చేసిన విషయం అందరికి తెల్సిందే అయితే ముఖ్యమంత్రి గారి ఈ ఆశయానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు మౌనం ప్రదర్శించడంఆందోళనకర విషయం స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీ కమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అధికారులు



ఇలాగే నిర్లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమ పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తీరు మార్చుకొని కురువ మాదాసులకు ఎస్సీ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు, అనంతరం డిమాండ్ల తో కూడుకున్న వినతి పత్రాన్ని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ,మదాసి కురువ సంఘాలు జిల్లా అధ్యక్షులు సి. హెచ్. వెంకటన్న, కర్యదర్శి గడ్డం తిప్పణ్ణ, గౌరవ అధ్యక్షులు బంగి బస్వరాజు,



నారాయణ పెట నియోజకవర్గం అధ్యక్షులు సింగారం కె.హన్మంతు, జి .అంజప్ప, ఉప్పధ్యక్షులు మాలె నర్సింహ, గౌరవ అధ్యక్షులు వెంకటప్ప, ప్రధాన కార్యదర్శి సిద్ధు, అమ్మ కోళ్ళ నర్సింహ , మండల అధ్యక్షులు భైయిరం కోండ వెంకటప్ప, గ్రామ అధ్యక్షులు పోర్ల లింగప్ప, రమేష్ ,అది రెడ్డి మలెష్, రాష్ట్ర నాయకులు బండారి మల్లేష్, జిల్లా నాయకులు మాదాసి కురువ భీమ్రాజ్, పేట జిల్లా ఉపాధ్యక్షులు, ఉట్కూర్ ఆశప్ప, నారాయణపేట నియోజకవర్గం అధ్యక్షులు గున్న పుల్ల చిన్న వెంకటప్ప, లంబడి తిరుపతయ్య, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహణ:

### - అదనపు ఎస్పి మహమ్మద్ రియాజ్ హూల్ హక్.





**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)**

నారాయణపేట జిల్లా: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు విభాగం తరఫున ప్రజల భద్రత, చట్టవ్యవస్థ సంరక్షణ, అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతమైన స్పందన లక్ష్యంగా మరికల్ లో ప్రత్యేక మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని అదనపు ఎస్పి ఎండి రియాజ్ హూల్ హాక్ తెలిపారు. రానున్న స్థానిక సంస్థలను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు సిబ్బందికి మాబ్ కంట్రోల్‌లో అనుసరించాల్సిన విధానాలు, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గందరగోళ పరిస్థితుల్లో శాంతిభద్రతలను ఎలా పరిరక్షించాలి అనే అంశాలపై సూక్ష్మంగా శిక్షణ ఇవ్వడం జరిగింది అని అదనపు ఎస్పి తెలిపారు. మాక్ డ్రిల్‌లో సిబ్బంది ఫుట్ ఫార్మేషన్, టీమ్ కోఆర్డినేషన్, హెచ్చరిక విధానాలు, చట్టపరమైన చర్యల ప్రక్రియలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ డ్రిల్ ద్వారా పోలీసులు ఏదైనా అనూహ్య పరిస్థితుల్లో తక్షణం, సురక్షితంగా స్పందించేందుకు సిద్ధంగా ఉంటారని అన్నారు. ప్రజల భద్రత మనకు అత్యంత ప్రాధాన్యం అని ప్రతి పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో, ప్రొఫెషనల్‌గా మాబ్ కంట్రోల్ నిర్వహించగలగాలి. ఇలాంటి డ్రిల్లులు రెగ్యులర్‌గా నిర్వహించడం ద్వారా తక్షణ స్పందన సామర్థ్యాన్ని పెంచుతున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాము, ఆర్.ఎస్.ఐ లు శివశంకర్, మద్దయ్య, కానిస్టేబుళ్లు మరియు ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:

### - దామరగిద్ద ఇంచార్జ్ ఎస్సై సురేష్

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 24)**

దామరగిద్ద: యువత భవిష్యత్తును దెబ్బతీస్తున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల ప్రమాదాలపై దామరగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దామరగిద్ద ఇంచార్జ్ ఎస్సై సురేష్ మాట్లాడుతూ…"డ్రగ్స్ ఒక వ్యక్తిని మాత్రమే కాదు%ౌ% ఒక కుటుంబాన్ని, ఒక సమాజాన్ని కూడా నాశనం చేస్తాయి. యువత ధ్యాసను చదువుల నుంచి తప్పదోవ పట్టించి జీవనాన్ని చీకటిలోకి నెడతాయి అని హెచ్చరించారు. మత్తు పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగించే ప్రభావం, వాటి వలన కలిగే వ్యసనం, చట్టపరమైన శిక్షలు, భవిష్యత్‌లో వాటి వల్ల నశించే అవకాశాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. యువత ఎల్లప్పుడూ మంచి స్నేహితులను ఎంచుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మీ జీవితాన్ని మార్చేది మీ నిర్ణయాలు%ౌ% మత్తు పదార్థాలు కాదు అని డ్రగ్స్‌కు నో చెప్పగల ధైర్యమే నిజమైన యూత్ పవర్ అని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అట్టి సమాచారం తెలిస్తే పోలీసులకు ఇవ్వాలని




లేదా 1908 టోల్ ఫ్రీ నెంబర్ లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావాలి

### -కెఆర్జిఆర్ ఆర్మీ చైర్మన్ లింగోజు కిరణ్ కుమార్

అక్షరకలం - చండూర్




గత ఎంపీ ఎలక్షన్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే సీఎం రేవంత్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తానని మాట ఇచ్చారు. అలాగే అధిష్టానం కూడా మాట ఇచ్చింది. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ... వస్తున్నాయి. నోటిఫికేషన్ రానే వచ్చింది. ఇప్పుడు ప్రజల్లో రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి గురించి చర్చించుకుంటున్నారు. దీనివలన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికల ముందే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని రాజగోపాల్ రెడ్డి వీరాభిమాని కె.ఆర్ జి ఆర్ ఆర్మీ చైర్మన్ లింగోజు కిరణ్ కుమార్ కోరారు. రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తే అరుణాచలం వస్తానని మొక్కుకునాడు. అయినా రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఆలస్యం అవ్వడంతో అరుణాచలం వెళ్లి మంత్రి పదవి రావాలని మొక్కును తీర్చుకుంటూ పొర్లు దండాలు పెడుతూ ఆ శివయ్య ని వేడుకుంటున్నాడు.

# విద్యార్థులకు వనభోజనాలు




అక్షరకలం - చండూర్

చండూరు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సోమవారం వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మానసిక ఒత్తిడిని జయించడం కోసం నల్లగొండ జిల్లా ఉపసంచాలకులు బి. శశికళ ఆదేశాల మేరకు వనభోజన కార్యక్రమం నిర్వహించామని వసతి గృహ సంక్షేమ అధికారి డి. రమ్యశ్రీ తెలిపారు. క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలను ఆటపాటలను నిర్వహించామని విద్యార్థులంతా సంతోషంగా గడిపారని తెలిపారు.

# చండూరు మండలం సర్పంచ్ రిజర్వేషన్లు ఖరారు

అక్షరకలం - చండూరు




వచ్చే నెలలో జరగనున్న చండూరు మండలం సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బంగారిగడ్డ - బిసి మహిళ, బోడంగిపర్తి -ఎస్సీ మహిళ. చామలపల్లి - బీసీ జనరల్. చొప్పరివారి గూడెం-బీసీ జనరల్, ధోనిపాముల -జనరల్ మహిళ, గొల్లగూడెం -జనరల్ మహిళ, గుండ్రపల్లి -జనరల్ మహిళ, ఇడికూడా -జనరల్ మహిళ, జోగిగూడెం-జనరల్, కస్తాల -ఎస్సీ జనరల్, కొండాపురం - జనరల్, నెర్మట-ఎస్సీ మహిళ, పడమటితాళ్ల -జనరల్, పుల్లెంల -బీసీ జనరల్, సిరిదేపల్లి ఎస్సీ జనరల్. తాస్కానిగూడెం- బీసీ మహిళ, తిమ్మారెడ్డి గూడెం- జనరల్ మహిళ . తుమ్మలపల్లి- జనరల్, ఉడతలపల్లి - జనరల్, రిజర్వేషన్లు కేటాయించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో గ్రామాలలో ఎన్నికల సందడి నెలకొంది.

# ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలి:-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

కల్వకుర్తి,నవంబర్24,అక్షరక లం

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని భక్తి భావంతో మెలగాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్,ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ అన్నారు.సోమవారం కడ్తాల్ మండలంలోని మైసిగండి శివాలయంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇరుముడి కార్యక్రమానికి స్థానిక నాయకులతో కలిసి జైపాల్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి సభ్యులుదశరథ్ నాయక్ మాట్లాడుతూ,,ప్రతి ఒక్కరూ భక్తి భావంతో వెలిగినప్పుడే ధర్మం నిలబడుతుందని తెలిపారు. ధర్మాన్ని పాటించేవారు



తప్పనిసరిగా భక్తి భావంతోనే మెలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్,భిక్య నాయక్,మాజీ ఎంపిటిసి ప్రియా రమేష్, నాయకులు పాండు నాయక్, భిక్య నాయక్ రాజు జానియా జగన్ నాయక్,నాగార్జున అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.రఘునాథపాలెం మండలానికి చెందిన వెంకటేశ్వర్లు తమకు 2009 లో సర్వే నెంబర్ 218 లో 75 చదరపు గజాల ప్లాట్ కేటాయించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో తనకు కేటాయించిన జాగాను చూపించడం లేదని, తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి, గుదిమల్ల గ్రామ ప్రజలు ఇటీవల ఏదులాపురం మున్సిపాలిటీలో తమ గ్రామాలను విలీనం చేశారని, తమ గ్రామాలలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉంటారని, ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల స్థానిక ప్రజలపై దుష్పరిణామాలు ఎదురవుతున్నాయని, దానిని రద్దు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం రెవెన్యూ గ్రామానికి చెందిన బాలయ్య గ్రామంలో కేజీబీవీ ఎదురుగా గ్రామకంఠ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ ఎర్రుపాలెంకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. తల్లాడ మండలం తెలగవరం గ్రామానికి చెందిన బోక్యా తులివ్వ తనకు గ్రామంలో ఉన్న 23 గుంటల భూమి డంపింగ్ యార్డ్ క్రింద పోయిన దానికి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధులను జవాబుదారీతనంతో పకడ్బందీగా నిర్వర్తించాలి...





### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ప్రభుత్వ విధులను అధికారులు%జూ% జవాబుదారీతనంతో0 పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి జిల్లా అధికారులతో సోమవారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మండల ప్రత్యేక అధికారులుగా విధులు నిర్వహిస్తున్న జిల్లా అధికారులు సంబంధిత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజావాణికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అందించిన ఫీడ్ బ్యాక్ నివేదికలను తీసుకోవాలని కలెక్టర్ డిఆర్ఓకు సూచించారు. ప్రతి జిల్లా అధికారి తనకు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేస్తూ ఆహార నాణ్యత, కిచెన్, పరిసరాలు ఇంప్రూవ్ చేయాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, వి.ఐ.పి. కార్యక్రమాల సమయంలో ప్రోటోకాల్ తప్పిదాలు ఉండవద్దని, వి.వి.ఐ.పి. కార్యక్రమాల షెడ్యూలింగ్ పక్కాగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం క్షుణ్ణంగా ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందజేయాలని, జిల్లా అధికారులు తమ వద్ద ఈ సమాచారం ఎప్పుడు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, జిల్లా అధికారులు తమ పరిధిలోని సిబ్బంది ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించేలా అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం ఉండటానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ యం. అపూర్వ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి ఆదేశాలతో రోడ్డు మరమ్మతులు

కల్వకుర్తి,నవంబర్ 24,అక్షర కలం

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తికల్వకుర్తి పట్టణంలోని కల్వకుర్తి కల్వకుర్తి నుండి కురుమిద్ద వరకు మట్టి రోడ్డు రోడ్డు అధ్వానంగ వారి రవాణా సౌకర్యానికితీవ్ర అంతరాయం కలగడంతో కురుమిద్ద గ్రామప్రజలు,బలరాంనగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది.ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్న విషయం దృష్టిలోఉంచుకొని సమస్యపై తక్షణమే సానుకూలంగా స్పందించి రోడ్డుకు మరమత్తులు చేపట్టాలని ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే అదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోడ్డుకు మరమ్మతులుచేయించారు. కాలనీవాసులు,కురుమిద గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి,చిన్న రాంరెడ్డి, పాండురంగారెడ్డి,సుధాకర్, రంగయ్య,పెద్ద వెంకటయ, లింగం,ప్రసాద్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వరం పరిష్కరించే దిశగా పోలీస్ గ్రీవెన్స్ డే.. జిల్లా యస్పి శరత్ చంద్ర పవార్ ఐపీయస్

అక్షరకలం - నల్గొండ టౌన్

సోమవారం పోలీసు గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించి జిల్లా యస్పి శరత్ చంద్ర పవర్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధితా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలను తక్షణ పరిష్కరించే విధంగా కృషి చేయడమే లక్ష్యంగా పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా పోలీసు



కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 33 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై వేగంగా స్పందించి పోలీసు సేవలు అందజేయాలని అధికారులకు యస్పి సూచించారు. ప్రతి ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని, ప్రజల ఫిర్యాదులను స్వీకరించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక విభాగం పని చేస్తున్నదని, ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి పిర్యాదులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి





## జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు

సూర్యాపేట అక్షర కలం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. జిల్లా, డివిజన్, మండల కార్యాలయాల్లో చాలా రోజులుగా ప్రజావాణి పిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిష్కరించుటకు సమయం కేటాయించాలని లేకపోతే చర్యలు తీసుకుంటామని ఆదేశించారు వారం రోజుల్లో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణి పిర్యాదు స్టేటస్ పై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.కార్మికుల భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ భవన, ఇతర నిర్మాణ రంగాలకు చెందిన( అవ్యవస్థీకృత రంగం )కార్మికులు సంక్షేమం కొరకు ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే ప్రభుత్వం లేబర్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశం పెట్టిందని అట్టి పథకాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. భవన నిర్మాణ కార్మికులు చాలా ఎత్తు లో పనిచేస్తారని ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగి మరణిస్తే 10 లక్షలు, శాశ్వత అంగ వైకల్యం 6 లక్షలు, పాక్షిక అంగ వైకల్యం 4 లక్షలు, సహజ మరణానికి 2 లక్షల రూపాయలు ప్రభుత్వం కార్మిక భీమా పథకం ద్వారా ఆర్థిక సహాయం చేస్తున్నందున అవ్యవస్థీకృత రంగానికి చెందిన కార్మికులు అందరు లేబర్ ఇన్సూరెన్స్ లో రిజిస్ట్రీ చేసుకొనేలా అధికారులు అవగాహన కల్పించాలని ఇప్పటికే జిల్లాలో 1,35,885 మంది కార్మిక భీమా లో రిజిస్ట్రీ అయి ఉన్నారని తెలిపారుతదుపరి కార్మిక భీమా పెంపు పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 25 దరఖాస్తులు,ఎంపిడిఓ లకు 11, డి డబ్ల్యూ ఓ కు 4,ఆర్డీఓ లకు 3 మిగిలిన 23 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని,మొత్తం 66 దరఖాస్తు లు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీఓ వేణు మాదవ్, డి ఆర్ డి ఓ వివి అప్పారావు,హౌజింగ్ పిడి సిధార్థ, అసి స్టెంట్ లేబర్ కమిషనర్ అరుణ,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,వెల్ఫేర్ అధికారులు శంకర్,ద౯యానంద రాణి,నరసింహారావు, శ్రీనివాస్ నాయక్,డి ఈ ఓ ఆశోక్,డి ఐ ఈ ఓ బాను నాయక్,డి ఎం హెచ్ ఓ వెంకట రమణ, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

# ధర్మపూరి మండలం నేరేళ్ల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:



హైదరాబాద్: నవంబర్24, ( అక్షర కలం న్యూస్):

ధర్మపూరి మండలంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులు కష్టపడి పండించిన వడ్లను ఎలాంటి కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్, సివిల్ సప్లయ్ అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి గారు తెలిపారు. అలాగే సన్న వడ్ల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులకు ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని పేర్కొన్నారు. "రైతులు మిల్లర్లతో మాట్లాడుకోవాలని ఎవరు చెప్పినా అది తగదు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదే. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుంది," అని మంత్రి గారు స్పష్టం చేశారు. "వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా ం మీ అన్నగా నాదే బాధ్యత," అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు రైతులకు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి..గోలి సైదులు



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్లగొండ జిల్లాలో సీఎంఆర్ రైస్ బాకీ ఉన్న మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నల్లగొండ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి గోలి సైదులు డిమాండ్ చేశారు. ఆయన సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో దాదాపు వివిధ సంవత్సరాలలో 100 నుండి 150 కి పైగా రైస్ మిల్లర్లు అధికార లెక్కల ప్రకారం సిఎంఆర్ బాకీ ఉన్నారని తెలిపారు.ముఖ్యంగా 2020 - 21వ లో అత్యధికంగా బాకీ ఉన్నట్టు పేర్కొన్నారు. నేటి వరకు సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోలేదని, ప్రశ్నార్థకం అయిందన్నారు. ప్రజలు వివిధ రూపాలలో పన్నులు కడుతూ ఉంటే జిల్లాలోని రైస్ మిల్లర్లు మాత్రం అత్యధికంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. 2021- 22 సంవత్సరం నుండి 2024 - 25 వ సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ జిల్లా కార్యాలయం నల్లగొండ కు సీఎంఆర్ బాకీ ఉన్న బియ్యం బకాయిలు 4,60,230.51 మెట్రిక్ టన్నులు బాకీ ఉందన్నారు. ఇప్పటికైనా సీఎంఆర్ చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న మిల్లర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వారి ఆస్తులు జప్తు చేయాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ర్యాండంగా తనిఖీ చేస్తామని వెల్లడి

## ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు లేదని స్పష్టీకరణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



స్థానిక సంస్థల ఎన్నికలను మండల ప్రత్యేక అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో 70 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి నిర్దేశించిన సమయంలోగా తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఇకపై అన్ని ప్రభుత్వ కార్యాలయాలను తాను ర్యాండంగా తనిఖీ చేస్తానన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులకు మినహాయింపు ఉండదని, ఒకవేళ అత్యవసరమైతే ముందుగానే అనుమతి తీసుకోవాలని చెప్పారు. మండలాల ప్రత్యేక అధికారులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేకంగా తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలని, అవసరమైతే ఎంపీడీవో కార్యాలయంలో కూర్చొని ఎన్నికలు సవ్యంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కాగా ఈ సోమవారం మొత్తం 70 ఫిర్యాదులు రాగా, జిల్లా అధికారులకు 39 రెవెన్యూ శాఖకి 31 వచ్చాయి. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఆర్డీవోలు వై.అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్మికుల బీమా పెంపు పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. జిల్లా కార్మిక శాఖ అధికారి, తదితరులు ఉన్నారు.

# ఎన్నికలపై ప్రజలకు అవగాహన ఉండాలి: ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా గ్రామస్తులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రఘునాధపాలెం ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ విజ్ఞప్తి చేశారు.పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే విధంగా పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ప్రజా రక్షణ, భద్రత



పోలీసుల లక్ష్యమని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

# నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్నదే ఇందిరమ్మ ఇళ్ల పథకం



## సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్:



హైదరాబాద్: నవంబర్ 24, ( అక్షర కలం న్యూస్):

గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆవుల సాయవ్వకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి, సోమవారం నాడు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కూడా హాజరై కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం సంకల్పించిన "ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం" లక్ష్యంగా ఇందిరమ్మ పథకం వేగంగా అమలవుతోందని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లను మంజూరు చేయడంలో ప్రభుత్వం కట్టుదిట్టంగా పనిచేస్తోందని చెప్పారు. ఇప్పటికే ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు నిర్మాణంలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేసి బిల్లులను పొందాలని సూచించారు.అలాగే, గ్రామాల్లో ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభించని పక్షంలో, ఇతర అర్హులైన వారిని ఎంపిక చేసుకునే పరిస్థితి వస్తుందని మంత్రి హెచ్చరించారు. ఆవుల సాయవ్వ కుటుంబం గృహప్రవేశం చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొంటూ, వారిని ఆదర్శంగా తీసుకొని మిగతా లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కోరారు.అనంతరం కలెక్టర్ గారతో కలిసి ఆవుల సాయవ్వ నూతన గృహంలో భోజనం చేసిన మంత్రి అడ్లూరి. కార్యక్రమంలో ఎమ్మార్వోలు, ఎంపిడివోలు, సంబంధిత శాఖ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955